శ్రీకాంత్ పిక్చర్స్ కలర్ స్కోప్ చిత్రం "గూఢచారి విక్రమ్" రికార్డింగ్ ప్రారంభం

లోగడ — 'అందమే ఆనందం' ప్రథమ చిత్రంతో ప్రజాభిమానాన్ని అందుకున్న శ్రీకాంత్ పిక్చర్స్‌వారుతమ ద్వితీయ కానుకగా కలర్ స్కోప్‌లో ఓ నరికొత్త థ్రిల్లర్ కథాగమనంగల చిత్రాన్ని శ్రీ కె. ఎస్. ఆర్. దాస్ దర్శకత్వంలో నిర్మించి విశాలాంధ్రప్రేక్షకులకుఅందజేయాలని సర్వ సన్నాహాలతో ముందుకురికారు. ఈ చిత్రానికి సంబంధించిన పాటల రికార్డింగ్ ప్రారంభం డిసెంబరు ఒకటవ తేదీన ప్రసాద్ స్టూడియోలో జరిగింది. తొలిగా శ్రీ ఆరుద్ర కలంనుంచి కమనీయంగా ఉరికిన

"చాల బాగుంది - బాగా దిగుతుంది!
నీ కంటి చూపు కత్తిలాగ
నా గుండెలోన రాజా - దిగుతుంది!"

పాటను గానకోకిల ఎస్. జానకి మృదు మధురంగా పాడగా రికార్డు జేయటం జరిగింది. వీరి షెడ్యూలు ప్రకారంగా జనవరి ఒకటవ తేదీనుండి ప్రారంభంకానున్న తొలి షూటింగులో పై పాటను జయమాలినిపై చిత్రీకరిస్తారు.

సంగీత దర్శకుడు ఎం.సత్యం తేనెజల్లులా కురిపించిన సంగీత సౌరభంలో ఈ చిత్రానికి సంబంధించిన నాలుగు పాటలను డిసెంబరు 1, 2, 3 తేదీలలో రికార్డు చేయటం జరిగింది. శ్రీ ఆరుద్ర రెండుపాటలను, శ్రీదాశరథి ఒక పాటను, శ్రీవేటూరి సుందర రామమూర్తి ఒక పాటను వ్రాశారు.

ఎస్. పి. బాల సుబ్రహ్మణ్యం, పి. సుశీల, ఎస్. జానకి ఈ చిత్రంలోని నాలుగు పాటలను శ్రోతలను తన్మయానందపరచేలా పాడారు.

గుండెలు జారదిరింపజేసే పైటింగ్ చిత్ర విచిత్రమయిన సన్నివేశాలు నిండివున్నఫెల్ యాక్షన్ కథాసారాంశంగల ఈ సంచలన చిత్రం శాలూకు షూటింగు ఫిబ్రవరి నెలాఖరు కల్లా పూర్తిచేసి, ప్రజా హృదయాన్ని రంజింపజేసేలా సకల అలంకరణలు దొప్పించి, మార్చి నెల 24 తేదీ కల్లా శ్రీకాంత్ పిక్చర్స్ డిస్ట్రిబ్యూటర్స్ ద్వారా అభిలాంధ్రంతటా విడుదల చేయాలని ఈ చిత్రనిర్మాత శ్రీ కాంత్ నహాతా సంకల్పించారు.

శ్రీ సుందర్‌లాల్ నహాతా సమర్పించు

అనంద్ ఆర్ట్స్ తొలిచిత్రం

ఆనంద్ ఆర్ట్స్, వారు తమ తొలి తెలుగు థ్రిల్లర్ చిత్రాన్ని జనవరిలో ప్రారంభిస్తున్నారు. ఈ చిత్రంలో భారీఎత్తున పోరాటాల చిత్రీకరణకు అనంతపురం పరిసరాలలో లోకేషన్స్ చూడాలనుకున్నారు. రచయిత లీలాట్టి సంభాషణలు, రాయలసీమ నాటకరంగంలో అపూర్వఖ్యాతి గడించిన శ్రీ జి. వెంకటావలం సంగీతం, యెల్లప్ప ఫోటోగ్రఫీ నిర్వహిస్తున్నారు. దర్శకుడు శ్రీ శేషగిరిరావు, ప్రొడక్షన్ మల్లెల రాజగోపాల్, కథ శ్రీరామమూర్తి, నిర్మాత జి. వి. రావు.

"నాయుడుబావ" లో హలం

రంగుల్లో భారీ పౌరాణిక చిత్రం "శ్రీ రేణుకాదేవి మహాత్మ్యం"

భారీ ఎత్తున తయారయి, రంగుల్లో రంగరంగ వైభవంగా రూపొందిన అత్యుత్తమ పౌరాణిక చిత్రం "శ్రీ రేణుకాదేవి మహాత్మ్యం" విడుదలకు సిద్ధంగా వుంది.

పద్మనాభ్ కంబైన్స్ అధినేతలు శ్రీ ఎస్. ఎస్. మూర్తి, శ్రీ ఎన్. ఎస్. భట్ నిర్మాతలుగా రూపొందించిన యీ మహత్తర పౌరాణిక చిత్రంలో ఎన్నో విశేషాకర్షణలు వున్నాయి.

నాటి "లవకుశ" నుంచి నిన్నటి "యశోదా కృష్ణ" వరకు పౌరాణిక గాథలను తీర్చి దిద్దడంలో తనకు తానే సాటియని నిరూపించుకున్న శ్రీ సి. యస్. రావు దర్శకత్వం మహేంద్ర బాలంటి ఛాయాగ్రహణాన్ని అందించిన శ్రీ ఎస్. ఎస్. లాల్ ఫోటోగ్రఫీ మరచిన మరపురాని శ్రీ సాలూరి హనుమంతరావు, సంగీత సృష్టి, జహుముఖ ప్రజ్ఞాశాలి అయిన సాహితీమిత్ర శ్రీ గన్నిట్ట చెంకటరావు పరిచయ ..... ఈ చిత్రంలోని కొన్ని ముచ్చటలు.

భాగవతోత్తముడయిన జమదగ్నిమహర్షి అర్ధాంగినాయి, పూజా పురుషుడయిన పరశురాముని మాతృమూర్తినయి, మహాపతివ్రత రేణుకాదేవి పాత్రను చక్కని ప్రతిభతో శ్రీమతి సరోజాదేవి పోషించటం జరిగింది.

కసుం పండువయిన వైదుంతం, కిరాతుడుని సద్భక్తులాలు, జపమగ్ని ఆశ్రమ పవిత్రత, కిరాతార్జునుల యుద్ధకాండ, రేణుకాదేవిని పరశురాముడు తండ్రి ఆజ్ఞపై సంహరించటం, నారద వినోదం, మొదలయిన ఎన్నో పౌరాణిక సన్నివేశాలు యీ చిత్రంలో పుత్రమోత్తంగా ప్రాణప్రతిష్ట చేయటం జరిగింది.

పండిత, పామరులను ఆకర్షించే యీ చిత్రంలో నక్షత్రకీరుటాలుగా జయమాలిని, హలం, చెన్నిరాజైన నిర్మల, భవాని అద్భుత నృత్య విన్యాసాలను ప్రదర్శించారు.

రంగుల్లో భారీ వ్యయ ప్రయాసకోర్చిన రూపొందింపబడిన యీ చక్కని పౌరాణిక చిత్రాన్ని అతి త్వరలో ఆంధ్రప్రదేశ్ అంతటా విడుదల చేయాలని నిర్మాతలు శ్రీ ఎస్. ఎస్ మూర్తి, శ్రీ ఎస్. ఎస్. భట్ సంకల్పిస్తున్నారు.

"మోహనరాగం" ప్రారంభం

స్వాతి అట్టు పిక్చర్స్ "మోహనరాగం" జాలాకు పూజ జెమినీ రికార్డింగ్ థియేటర్‌లోప్రారంభమయింది. శ్రీ త్రివిక్రమరావు శ్రీకారంతో మొదలైన "మోహనరాగం" ఒక మనసు పాడితే మోహనరాగం రెండు హృదయాలు కూడితే జీవనరాగం అన్న మోహనరాగంతో సరిగమలు కూర్చబడిన పాట మెట్ట మెదటి పాటగా రికార్డింగ్ ఇంజనీరు శంకరనాథ్ రికార్డు చేశారు. పై పాటను డా॥ సి. నారాయణరెడ్డి భావనావటీమకు, మాస్టర్‌వేణు స్వరకల్పనలో సుశీల గానం చేయగా ఆనంద్ అదేపాటను మరల పాడారు.

వేణువు కాజేసినావారాధికా...నా ప్రాణము లాగేసినావా రాధికా...అని క్లాసిక్‌గాయన్-పి. బాలసుబ్రహ్మణ్యం పాడిన పాటకు, డా॥ సి. నారాయణరెడ్డి రచించగా మాస్టర్‌వేణు స్వరకల్పన చేశారు.

"ప్రేమింజే రసికుల్లారా
మురిపించే మువ్వల్లారా
అందాల ఈ లోయ మీదేలే...ఇదిమీరేలే
అన్న రవారీ గీతిక దాశరథి కళా రసికతకు, వాణీ జయరాం కోయిల కంఠానికి మాస్టర్‌వేణు సంగీతానికి గీటురాయిగా నిలిచింది. పై మూడు పాటలు 12వ తేదీన రికార్డుచేసి ...

"గలగల పారే సెలయేరా
కిలకిల నవ్వే జవరాలా
ఎక్కడి కెళుతున్నారు?
ఎందుకు ఎందుకు ఈ జోడు?

అన్న చెరువు అంజనేయశాస్త్రి భావనా పటిమకు మాస్టర్ వేణు స్వరాల కల్పనకు పోటీగా పి. సుశీల, బాలసుబ్రహ్మణ్యంగానం చేశారు. చిత్రంలోని పాటలన్ని రికార్డింగు గావింప బడినవి. మనసులను దండింపజేసేది, రెండు హృదయాలను ఏకం చేసేది రాగం, కొన్ని జీవితాలను కలిపేది గీతం, అన్న సమస్యకు సెంటిమెంటును ముడికలిపి "మోహన రాగం"గా నిర్మిస్తున్నారు. జనవరి అఖరి వారంనుండి హైదరాబాద్ పరిసర ప్రాంతాలలో షూటింగు ప్రారంభిస్తారు. అతి త్వరలో నటీ నటులను ఎన్నుకుని షూటింగు ప్రారంభించే "మోహనరాగాని"కి.....

కథ - మాటలు పి.సెట్టి లక్ష్మణరావు సంగీతం : మాస్టర్ వేణు, నిర్మాత : పెద్దా అప్పారావు స్క్రీన్ ప్లే దర్శకత్వం : యస్. గోపాలకృష్ణ.

దేవదాస్ దర్శకత్వంలో 'చలి చీమలు'

నిడదవోలు సమీప గ్రామంలో "ఉమ్మడి బ్రతుకులు" నిర్మాతలు శ్రీయుతులు శ్రీ జె. వెంకటార్య, శ్రీ బి. ఆర్. రాజు గ్రామిక చిత్ర బ్యానర్‌పై "చలి చీమలు" చిత్రం షూటింగు యిటీవల విడదలలో మాజీ మున్సిపల్‌చైర్మన్ శ్రీ కొత్తపల్లి శ్రీరాములు కెమెరా స్విచ్ ఆన్ చేశారు. పారిశ్రామిక వేత్త శ్రీ యిమ్మజీ విష్ణురావు క్లాప్ కొట్టారు. ఈ సందర్భంలోహాజరైన పెద్దలను ప్రజలను చిత్రములో పని చేయుచున్న కళాకారులు పెక్కిషియన్లు నిర్మాతలు పరిచయం చేశారు" ఈ చిత్రంలో హీరోగా సత్యేంద్ర కుమార్, కెమేరామెన్‌గా లక్ష్మణగోరే, దర్శకుడు, ప్రముఖ విలన్ శ్రీ దేవదాసు పనిచేయుచున్నారు. ఈ బృందం 15 రోజులపాటు గోపవరంలో తమ చిత్ర ముహూర్తి చేయుదుడు నిర్ణయించుకున్నారు. గోపవరం సర్పంచ్ శ్రీ చక్కి వెంకటరావు ఈ బృందమునకు అవసరమయిన సహకారం ఇచ్చారు.

"మేలుకొలుపు" లో చద్దనాభంతో మాస్టర్‌ప్రభాకర్ తదితరబాలనటులు

అత్యవసర పరిస్థితి, చట్టబద్ధ పాలనా సహజీవనం చేయలేవు

బెంగుళూరు, డిసెంబరు 28

అత్యవసర పరిస్థితి, చట్టబద్ధపాలన సహజీవనం చేయజాలదని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎం. హెచ్. బేగ్ మొన్న ఇక్కడ చెప్పారు.

"సంపూర్ణ అధికారం, సంపూర్ణగా అవినీతి పదలను చేస్తుందనేది ప్రపంచ చరిత్ర చెల్లడిస్తున్నదని, న్యాయం, చట్టబద్ధపాలన, సమానత, స్వేచ్ఛలు లేని సమాజంలో అవి జరుగుతుందని బెంగుళూరు అడ్వొకేట్ అసోసియేషన్‌లో ప్రసంగిస్తూ శ్రీ బేగ్ అన్నారు.

రాజ్యాంగంఅనేది ఒక దేశ మౌలిక శాసనమని, న్యాయస్థానాలు రాజ్యాంగ నిబంధనం ప్రకారం న్యాయాన్ని అమలు చేయాలని చెప్పారు.

ప్రాథమిక హక్కుల అమలు నిలుపుచేయడం జరిగినప్పుడు న్యాయస్థానాల అధికారాలు రద్దు అయినాయి. న్యాయస్థానాలే తమ హక్కులిన్ని రద్దు చేసుకున్నాయని చెప్పడం పొరపాటు. ఈ అధికారాల రద్దుకు రాజ్యాంగ నిబంధనలే వీలు కల్పించాయి అని శ్రీ బేగ్ అన్నారు.

రాజ్యాంగ పరిధిలో పనిచేసే న్యాయస్థానాలను రాజ్యాంగంలో పొందుపరిచి వున్న నిబంధనలను నిందించరాదు అన్నారు.

శ్రీ బేగ్ బార్ అసోసియేషన్‌అవరణలోకి రాగానే కొందరున్యాయవాదులు "బేగ్ వెనక్కి వెళ్ళిపో", ప్రజలకు—రాజ్యాంగానికి ద్రోహం చేశావు' అని నినాదా లిచ్చారు.

గ్రామీణ విద్యుత్ కార్పొరేషన్‌చే బాండ్ల విడుదల

న్యూఢిల్లీ, డిసెంబరు 28

గ్రామీణ విద్యుత్ కార్యక్రమాల నిర్వహణకై సహాయంగా రు. 10 కోట్ల వసూలు సమీకరణకు గ్రామీణ విద్యుత్ కార్పొరేషన్ నూతన బాండ్లను విడుదల చేయనున్నట్లు మొన్న యిక్కడ అధికార ప్రకటన తెలియజేసింది.

నాల్గవసారి విడుదల చేస్తున్నఈ బాండ్లకు సంవత్సరానికి 6 శాతం వడ్డీ చెల్లింపు వుంటుంది. 10 సంవత్సరాల తర్వాత తిరిగి చెల్లింపు జరుగుతుంది.

అంతకు ముందు మూడు దపాలుగా గ్రామీణ విద్యుత్ కార్పొరేషన్ విడుదల చేసిన బాండ్ల విలువ రు. 30.42 కోట్లు వుంటుంది.

బాండ్ల విలువ రు. 1000; రు. 10000 రు. 2500, రు. 1లక్ష వుంటుంది. బాండ్లు 1978 జనవరి 10 వ తేదీనుండి కొనుగోలుకు విడుదల చేస్తారు. ప్రతి సంవత్సరం జనవరి 10 న, జులై 10 న అదునెలలకు ఒకమారు వడ్డీ చెల్లిస్తారు. ఈ బాండ్లకు అసలు, వడ్డీ చెల్లింపులకు కేంద్ర ప్రభుత్వ పూర్తి హామీ వుంటుంది.

దేవాలయాల అభివృద్ధిపై మంత్రి వివరణ

హైదరాబాద్, డిసెంబరు 28

రాష్ట్రంలోని పురాతన దేవాలయాలన్నింటిని అభివృద్ధి పరచేందుకుగాను, వాటిని పురావస్తుశాఖనుండి తిరిగి స్వాధీనం చేసుకొనే విషయాన్ని తీవ్రంగా పరిశీలిస్తున్నట్లు దేవాదాయ ధర్మాదాయశాఖమంత్రి శ్రీలక్ష్మణ దాసు నిన్న శాసనమండలిలో తెలిపారు.

వీటిలోనున్న ప్రాచీన దేవాలయాలను ప్రభుత్వం తీసుకుంటుందని అన్నారు.

శ్రీ చెంగల్‌రెడ్డి ప్రభృతుల ప్రశ్నలకు మంత్రి సమాధానం చెపుతూ అనంతపురం జిల్లాలోని లేపాక్షి దేవాలయంపునర్నిర్మాణానికి రు. 34 లక్షల ఖర్చుతో ఎత్తకాన్ని రూపొందించామని, అయితే ఆ దేవాలయం పురావస్తుశాఖ క్రింద పుండటంవల్ల ప్రభుత్వం చర్యలు తీసుకునేందుకు సాంకేతిక పరమైన ఇబ్బందులు ఏర్పడుతున్నాయని అన్నారు.

ఈ దేవాలయం అభివృద్ధికి పురావస్తు శాఖ ఎలాంటి చర్యలు చేపట్టటం లేదని అన్నారు.

రాష్ట్రంలో అన్ని ప్రాచీన దేవాలయాల చిత్రాలను ప్రాయించమని ఆదేశించామని, వాటిని అభివృద్ధి చేయటానికి తిరుపతి వెంకటేశ్వరస్వామి దేవస్థానం నుండి కావలసిన నిధులు లభిస్తున్నాయని మంత్రి అన్నారు. (ఏ. వి.)

మహారాష్ట్ర ప్రభుత్వోద్యోగుల సమ్మె కొనసాగింపు నిర్ణయం

సమన్వయ కమిటీ కార్యవర్గ నిర్ణయం

బొంబాయి, డిసెంబరు 28

సమ్మె విరమించలేనింతగా లోగడ ప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్ సలహాను, రాష్ట్రపతి చేసిన విజ్ఞప్తిని పరిశీలించిన అనంతరం, మహారాష్ట్ర ప్రభుత్వ, అర్ధ ప్రభుత్వ ఉద్యోగులు గత 14 రోజులుగా చేస్తున్న ఆందోళనను కొనసాగించాలని నిన్న నిర్ణయించారు.

రాష్ట్రపతి విజ్ఞప్తిని, పూనాలో ప్రధాని చేసిన ప్రకటనను సమన్వయ కమిటీ కార్యవర్గ సమావేశంలో చర్చించడం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల, అర్ధప్రభుత్వోద్యోగుల, ఉపాధ్యాయుల సంఘాల సమన్వయ కమిటీ కన్వీనరు శ్రీ ఆర్. డి. కార్నిక్ చెప్పారు. సమన్వయ సంఘం అధ్వర్యాననే సమ్మె జరుగుతోంది.

ఆర్థిక న్యాయం కోసం 10 లక్షల మంది ఉద్యోగులు సమ్మె చేస్తున్న చరిత్రాత్మక ఉద్యమం యిదని, యీ ఉద్యమానికి స్వంత వలుకుబడి, ప్రతిష్టకలదని, అందుచేతదానిని తామె దరం నిలుపుచెయ్యలేమనీ కార్యవర్గం భావించినట్టు కార్నిక్ తెలిపారు.

ఉద్యోగులు సమ్మె విరమించి, గవర్నరును కలుసుకొని మధ్యవర్తిత్వానికి, అర్బిట్రేషన్‌కు లేదా యితర చర్యలు ద్వారా వివాదం పరిష్కరించమని కోరవలసిందిగా స్థానిక డి. డి. టూరిజం కార్యాలయ రజతోత్సవాల ముగింపు సమావేశంలో రాష్ట్రపతి ప్రసంగిస్తూ విజ్ఞప్తి చేశారు.

"వారు సమ్మె విరమించి రేపే డ్యూటీలలోచేరి, గవర్నరు వద్దకు వెళ్ళవలసిందిగా వారికి నేను విజ్ఞప్తి చెయ్యదలచుకున్నానని అన్నారు.

ఉద్యోగులు వెంటనే సమ్మె విరమించి వెంటనే ఉద్యోగాలలో చేరవలసిందిగాను, మీరు సమ్మె విరమింపక పోతే మీ సమస్యలన్నిటిని చూడనని ప్రధాని శ్రీమొరార్జీదేశాయ్ నేడు పూనాలో ఆయనను కలుసుకొన్న సమ్మెచేస్తున్న ఉద్యోగుల ప్రతినిధి వర్గానికి సలహా యిచ్చారు.

సమ్మె సమస్యపై ప్రధానమంత్రి వెలిబుచ్చిన అభిప్రాయం పట్ల ముఖ్యమంత్రి శ్రీ వసంత దాదాపాటిల్ పూర్తిసంతృప్తి వ్యక్తం చేశారు.

రేపు బొంబాయిలో మంత్రి వర్గం సమావేశం అయి, ఏదయినా నిర్ణయంచేస్తే, తర్వాత దానిని తెలియపరుస్తామని చెప్పారు.

ప్రెస్‌కౌన్సిల్‌కు చట్టబద్ధ ప్రతిపత్తి కల్పనకు తిరస్కృతి

న్యూఢిల్లీ, డిసెంబరు 27

కొత్తగా ఏర్పాటు చెయ్యబోయే ప్రెస్ కౌన్సిల్‌కు చట్టబద్ధమైన ప్రతిపత్తి కలుగచెయ్యవలసినంత అవసరభారత వార్తాపత్రికల సంపాదకుల సభ తెలిపిన కోర్కెను సమాచార, ప్రసార శాఖ మంత్రి శ్రీ యల్. కె. అద్వానీ తిరస్కరించారు.

ప్రెస్ కౌన్సిల్ ఏర్పాటుకు సంబంధించిన మౌలిక లక్ష్యం దానికి చట్టబద్ధ ప్రతిపత్తి కల్పించడం కాదని, ప్రెస్ కౌన్సిల్‌కు అధికారులు ఏర్పాటుచెయ్యవలసిన అవశ్యకత లేదనీ ఎ. ఐ. ఎన్. ఇ. సి. 24 వ వార్షిక సభలో ప్రసంగిస్తూ శ్రీ అద్వానీ చెప్పారు.

కొత్త ప్రెస్ కౌన్సిల్ చట్టంలో ప్రభుత్వాన్ని గురించి పేర్కొనలేదనీ, ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఫిర్యాదులు వచ్చిన సందర్భాల్లో, ప్రభుత్వానికి సంబంధించినంతవరకు ప్రెస్ కౌన్సిల్‌కు ప్రమేయం లేకుండా గత ప్రభుత్వం చేసిందనీ చెప్పాడు.

గత వారం పార్లమెంటులో ప్రవేశపెట్టిన కొత్త ప్రెస్ కౌన్సిల్ బిల్లులో ప్రభుత్వాన్ని కౌన్సిల్ విమర్శించడానికి అవకాశం కల్పించామనీ, యిది చెప్పదగ్గ ముందంజ అని తెలిపారు.

పార్లమెంటులో ప్రెస్ కౌన్సిల్ బిల్లును ప్రవేశ పెట్టటం సరైన మార్గంలోతీసుకున్న చర్య అని, యీ చర్య పత్రికా స్వేచ్ఛకు హామీఇస్తుందనీ నిన్నటి సమావేశంలోహర్షం తెలుపుతూ ఒక తీర్మానాన్ని ఆమోదించారు.

ప్రెస్ కౌన్సిల్ బిల్లు విషయంలో ఎ. ఐ. ఎన్. ఇ. సి. సూచనలు చెయ్యడానికి స్వేచ్ఛ కలదనీ, రాజ్యసభలో బిల్లుపై జరిగే చర్చకు యీ సూచన ప్రోత్సాహకరంగా వుంటుందని మంత్రి అన్నారు.

వ్యవసాయ శాస్త్రజ్ఞులకు చరణ్‌సింగ్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, డిసెంబరు 28

ఉత్పత్తిని పెంచటానికి భారతీయ రైతులకు ముఖ్యంగా సన్నకారు రైతులకు తమ పరిశోధనలు ఎంతవరకు తోడ్పడుతున్నాయన్న విషయాన్ని అధ్యయనం చేయవలసిందిగా వ్యవసాయ శాస్త్రజ్ఞులకు హోంమంత్రి శ్రీ చరణ్‌సింగ్ నిన్న విజ్ఞప్తిచేశారు.

భారత వ్యవసాయ ఆర్థిక వ్యవహారాల సంఘం 37 వ వార్షిక సమావేశానికి ప్రారంభోత్సవం చేస్తూ చిన్న కమతం అన్న భావన స్వస్తి చెప్పలేమని, దాన్ని యాంత్రీకరణ చేయలేమని ఆయన అన్నారు.

గత 30 సంవత్సరాల కాలంలో వ్యవసాయానికి ప్రాధాన్యత యివ్వటం జరగలేదని అన్నారు. అలా యిచ్చివుంటే మొత్తం ప్రపంచంలో సగానికి భారత ఆహార పదార్థాను సరఫరాచేసేస్థితిలో వుండేదనిఅన్నారు.

వ్యవసాయ శాస్త్రజ్ఞుల దృక్పథం యితర దేశాల రచయితల పరిశోధక గ్రంథాల ప్రాతిపదికగా వుండరాదని భారత పరిస్థితులకు అనుగుణంగా పరిశోధనలు జరపాలనిఅన్నారు.

సమగ్ర విద్యాబిల్లు వెంటనే సభలో ప్రవేశ పెట్టాలి

శ్రీ వై. వి. కృష్ణారావు డిమాండ్

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, డిసెంబర్ 28

సమగ్ర విద్యా బిల్లుపై జాయింట్ సెలక్ట్ కమిటీ ఏకగ్రీవ నివేదిక సమర్పించి చాలా కాలమైన ధన్యవాదాల బిల్లు కాలదోషం నష్టపరుచుకుండా వెంటనే సభలో ప్రవేశపెట్టాల్సిందిగా ఉమ్మడి నిస్తు పక్ష నాయకులు శ్రీ వై. వి. కృష్ణారావునిన్న శాసనసమావేశాలలో డిమాండ్ చేశారు. అయితే సమయం లేదని మంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావు అన్నారు.

సెలక్ట్ కమిటీ నివేదిక పరిశీలన కూడా రెండుసార్లు సభ సమావేశాలు జరిగినా ఆ బిల్లును ఎందుకు ప్రవేశ పెట్టలేదని శ్రీ వై. వి. కృష్ణారావు ప్రశ్నించారు.

అవసరమైతే రెండురోజులాలోనేఆ బిల్లును సభలో ఆమోదింపగలమని హామీ యిస్తామన్నారు.

శ్రీ వి. వి. రాఘవాచారి శ్రీ వై. వి. కృష్ణారావు డిమాండ్‌కు బలపరుస్తూ ఈ బిల్లును కాలదోషంపట్టేందుకు ప్రభుత్వం బుద్ధిపూర్వకంగానే జాప్యం చేస్తున్నదన్న అనుమానం కలుగుతోందన్నారు. ప్రశ్నోత్తరాల సమయంలో ఒక ప్రశ్నకు విద్యామంత్రి శ్రీ మండలి జవాబిస్తూ "విద్యా బిల్లులో" చేర్చామని చెప్పడంలో శ్రీ వై. వి. కృష్ణారావు పై డిమాండ్ చేశారు.

ప్రధానప్రశ్నకు జవాబిస్తూ ఎయిడెడ్ సంస్థలలో ఉపాధ్యాయేతర సిబ్బందికి యింటిఅద్దె అలవెన్స్, సిటీ కాంపెన్సేటరీ, లిబరలైజ్డ్ పెన్షన్ తదితర సౌకర్యాలు 1977 మే 1 నుండి విస్తరింపచేస్తూనిర్ణయించామని మంత్రి తెలిపారు. అయితే ప్రయివేటుయాజమాన్యాలు ఈ సౌకర్యాలను అమలు పరచడానికి తగిన నిధులు లేనందున ప్రభుత్వ గ్రాంట్ పెంచాలని శ్రీ మాణిక్యరావు కోరగా ప్రభుత్వం అన్ని కమనూ [illegible] మంత్రి [illegible] తెలిపారు.

సోవియట్ యునెస్కో కమిషన్‌చే పుస్తకాల బహూకరణ

మద్రాసు, డిసెంబరు 27

సోవియట్ డిప్యూటీవిదేశాంగమంత్రి సోవియట్ యునెస్కో కమిషన్ చైర్మన్ బి. ఇమెస్కోవ్ రచన భారతదేశంలోని సోవియట్ రాయబార కార్యాలయ సౌర్యవ్యవహర్త విక్టర్ పి. యూహానిన్ భారతప్రభుత్వవిద్యా సాంస్కృతిక శాఖ కార్యదర్శి శ్రీ పి. సభా నాయకం అధికసంఖ్యలోపుస్తకాలను బహూకరించారు. ఈ గ్రంథాల బహూకరణ భారత స్వాతంత్ర్య 30 వ వార్షికోత్సవం, అక్టోబరు సోషలిస్టు మహా విప్లవ 60 వ వార్షికోత్సవం కొనసాగించేనని యూహానిన్ చెప్పారు. ఈ గ్రంథాలు అక్టోబరు విప్లవ చరిత్ర, విద్య, సాహిత్యం తదితర అనేక విషయాలను సంబంధించినవని ఆయన చెప్పారు. భారత స్వాతంత్ర్య 30 వ వార్షికోత్సవ గౌరవ చిహ్నంగా యీసంవత్సరం డిసెంబరు 14వ తేదీన సోవియట్ యూనియన్‌లో విడుదల చే

మెరుపువారిన జీవితాలను చిగురింప జేసేందుకు కమ్యూనిస్టుపార్టీ, ప్రజాసంఘాల కార్యకర్తల కృషి

సేవా సహాయక కార్యక్రమాలను సమన్వయం పరిచిన అవనిగడ్డ శిబిరం

దివి తాలూకాలో ఉప్పెన బాధితుల సహాయార్థం ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు పార్టీ నిర్వహించిన కార్యక్రమాలను సమన్వయం చేయటానికి ఏర్పాటైన అవనిగడ్డలో ప్రధాన క్యాంపు గొప్ప కృత్యాన్ని నిర్వహించింది.

ఉల్లిపాలెం, గుడివీర్వరం, మందపాకల పరిసర ప్రాంతాలలో కార్యక్రమాల నిర్వహణకు యీ క్యాంపు అవసరమైన ఏర్పాట్లు చేసింది. ఆర్థికంగా అనేక అవరోధాలు కమ్యూనిస్టుపార్టీ శిబిరానికి సహకరించనే వున్నా, ఆత్మవిశ్వాసం, అవిరళ కృషితో బృహత్తర కార్యక్రమాన్ని నిర్వహించింది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి వందల సంఖ్యలో కార్యకర్తలు వచ్చేవారు. ఒకోరోజు అనుకున్న సంఖ్యకన్నా అధిక సంఖ్యలో వచ్చేవారు.

వచ్చిన వారికి వెంటనే ఏర్పాట్లను శిబిర బాధ్యులు చేసేవారు. నిర్వహించవలసిన కార్యక్రమాలు ఎక్కువ. ప్రతి నిమిషం అది విలువైనది. గ్రామంలో నిర్మాణ కార్యక్రమాలు సంబంధపడుతూ కార్యకర్తలను పంపేవారు. గృహ నిర్మాణంలో వాసాలు, తాటాకు సరఫరాలో ఆటంకాలు ఏర్పడ్డాయి. వెంటనే కమ్యూనిస్టు కార్యకర్తలు వాటి సరఫరా సక్రమంగా వుండేలా చూశారు. లారీలలో లోడింగ్ చేసి, గ్రామాలకు తీసుకువెళ్ళి అన్‌లోడ్ చేసేవారు. దీనినిర్వహించినతీరు ప్రభుత్వ యంత్రాంగానికి ఆశ్చర్యాన్ని కలిగించింది.

ప్రదేశ్ విద్యార్థి ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ శ్రీనివాసులు నాయుడు, అనంతపురం జిల్లా కమ్యూనిస్టు నాయకులు

మందపాకల గ్రామంలో గృహాల పునర్నిర్మాణంలో పాల్గొన్న కమ్యూనిస్టుపార్టీ, ప్రజా సంఘాల కార్యకర్తలు

శ్రీ బి. రవీంద్రనాథ్, కృష్ణాజిల్లా రైతు సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. అచ్యుతరామయ్యల నాయకత్వాన అనంతపురం జిల్లా నుండి వచ్చిన కమ్యూనిస్టు పార్టీ, విద్యార్థి యువజన సమాఖ్యల, యితర ప్రజా సంఘాల వాలంటీర్లు 110 మంది అవనిగడ్డ శిబిరంలో వుంటూ రోజూ మందపాకల వెళ్ళి బాధితులపునరావాస, గృహాల పునర్నిర్మాణ కార్యక్రమాలలో పాల్గొన్నారు.

ఈదళం మందపాకలలో 50 మాతృగృహాలను నిర్మించింది. మందపాకల, పాదాలవారి పాలెంలో రోడ్లను దాగుచేసి పారిశుద్ధ్య కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉప్పెన దీక్షత్సం తర్వాత 20 రోజులకు కూడా శిథిలాలను తొలగిస్తుండగా బయటపడిన 15 మానవ మృతదేహాలను ఖననం చేశారు.

మందపాకలలో 400 కిలోల బియ్యం, 150 బట్టల ప్యాకెట్లు, 300 వంట సామాగ్రి వెల్లను బాధితులకు ఈ వాలంటీర్లు పంచిపెట్టారు.

పాదాలవారి పాలెంలో రోడ్లు శుభ్రం చేసి బాధితులకు 200 బట్టల ప్యాకెట్లను పంపిణీ చేశారు.

ప్రారంభంలో మృత దేహాల తొలగింపులో పెక్కు చిక్కులను ఎదుర్కొన్నా వాటిని క్యాంపు బాధ్యులు పరిష్కరించారు. ఇది ఏనాడూ తెలియని కార్యక్రమం అయినా ఓర్పుగా అధిగమించారు.

డాక్టరు గద్దె వెంకట కృష్ణారావుగారి యింట్లో యీ క్యాంపును ఏర్పాటు చేశారు. శ్రీమతి వనజాక్షమ్మగారి యితర కుటుంబ సభ్యులు ఎంత పొద్దుపోయినా, ఎంత ప్రొద్దున పనులు ప్రారంభించ వలసి వచ్చినా వసతి, భోజన ఏర్పాట్లకు సహాయపడ్డారు. శిబిరంలో ప్రతి ఒక్కరినీ తమ కుటుంబ సభ్యులుగా చూసుకున్నారు.

దివి తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ దోనేపూడి దత్తు. జిల్లా రైతుసంఘం నాయకులు శ్రీ కంకటేశ్వర్లు, అచ్యుతరామయ్య, శ్రీ వరుచూరి శ్రీనివాసరావు, యువజన నాయకులు శ్రీ బి. అజాద్, విద్యార్థి నాయకులు శ్రీ యన్. వెంకటేశ్వరరావు, శ్రీ కాకర్ల గోపీచంద్ ప్రభృతులు క్యాంపును నిర్వహించారు.

రాష్ట్ర కమ్యూనిస్టు సమితి తుపాన్ బాధితుల సహాయక కమిటీ కన్వీనర్ శ్రీ దాసరి నాగభూషణరావు కార్యక్రమాలను సమీక్షించి సమన్వయ పరుస్తూ విజయవంతంగా జరిగే టట్లు చూశారు.

అవనిగడ్డలోని కమ్యూనిస్టుపార్టీ వాలంటీర్ల శిబిరం

చల్లపల్లి చక్కెర ఫ్యాక్టరీ మండలం నుండి చెరకు మళ్ళింపు

ముఖ్యమంత్రి వివరణ

హైదరాబాదు, డిసెంబరు 28

చల్లపల్లి చక్కెర ఫ్యాక్టరీ మండలం క్రింద చెరకును మొత్తం క్రష్ చేయగల శక్తి ఆ ఫ్యాక్టరీకి ప్రస్తుతం లేనందున ఆ చెరకును యితర ఫ్యాక్టరీలకు మళ్ళించ డానికి అనుమతిస్తున్నామని, ఈ మేరకు ఇది వరకే ఉత్తర్వులు జారీచేశామని నేడు శాసన మండలిలో శ్రీ వై. వి. కృష్ణారావు సావధాన తీర్మానం సందర్భంగా వాక్యం చేసుకుంటూ ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు తెలియచేశారు.

చల్లపల్లి ఫ్యాక్టరీ మండలంలో రెండు లక్షల 6 వేల టన్నుల చెరకు ఉత్పత్తి అవుతుందని, తుపాను, ఉప్పెనలవల్ల అది సగానికి పడిపోయినా లక్ష 30 వేల టన్నుల మేరకు వుంటుందని, చల్లపల్లి ఫ్యాక్టరీ ప్రస్తుత శక్తి మేరకు రెండు మాసాలలో 60 వేల టన్నులకు మించి క్రష్ చేయలేదని శ్రీ వై. వి. కృష్ణారావు తెలిపారు.

ఆ మిగతా చెరకును మిగతా ఫ్యాక్టరీలకు మళ్ళించాలని, చల్లపల్లి ఫ్యాక్టరీ టన్నుకు రు. 130 లు చెల్లించేట్లు చూడాలని కోరారు. తక్కువ రేటును కేంద్రం నిర్ణయించినందున ఫ్యాక్టరీలను నిర్వహించ జాలమని ముఖ్యమంత్రి, చక్కెర మంత్రిహోదా నిస్సహాయతను వ్యక్తం చేశారు.

హాథీ కమిటీ సూచనలపై సిఫార్సులకు మంత్రివర్గ కమిటీ

న్యూఢిల్లీ, డిసెంబరు 28

మండల ధరలు, బహుళజాతి కార్పొరేషన్‌లపై హాథీ కమిటీ చేసిన సూచనలపై సిఫార్సులు చేసేందుకు రక్షణమంత్రి శ్రీజగ్‌జీవన్‌రామ్ అధ్యక్షతన బహుగుణ సభ్యుల కమిటీని కేంద్ర మంత్రివర్గం నేడు నియమించింది.

హాథీ కమిటీ నివేదికపై పెట్రోలియం, రసాయనాల మంత్రిత్వ శాఖ చేసిన కొన్ని ప్రతిపాదనల పరిశీలన అనంతరం కమిటీ ఏర్పాటుకు మంత్రివర్గం నిర్ణయం తీసుకున్నది.

ఈ కమిటీలో శ్రీ జగ్‌జీవన్‌రామ్‌తోపాటు పెట్రోలియం మంత్రి శ్రీ బహుగుణ, ఆర్థిక మంత్రి శ్రీ చవ్హాన్, ఆరోగ్యమంత్రి శ్రీ రాజ్‌నారాయణ్, పరిశ్రమల మంత్రి శ్రీ జార్జి ఫెర్నాండెజ్ ఉంటారు.

మండల కంపెనీల లావాదేవీలన్నిటిని గణనీయంగా తగ్గించాలని హాథీ కమిటీ సూచించింది. బహుళజాతి కార్పొరేషన్‌లకు సంబంధించిన విదేశీ పెట్టుబడులను 40 శాతానికి తగ్గించాలని కోరింది. విదేశీ బహుళజాతి కార్పొరేషన్లు జాతీయానికి వ్యతిరేకం గాదని కూడా కమిటీ తెలిపింది.

కమిటీ నివేదికకు సంబంధించి వివిధ అంశాల పరిశీలన అనంతరమే నిర్ణయాలు తీసుకోవాలని అభిప్రాయాన్ని మంత్రివర్గం వ్యక్తం చేసిన దృష్ట్యా కమిటీ ఏర్పడింది.

పంచాయతీ శాఖ మంత్రిపై శాసనసభలో ఉభయపక్షాల విమర్శ

హైద్రాబాద్, డిసెంబరు 28

పంచాయతీ రాజ్‌మంత్రి శ్రీ ఆర్. నారపరెడ్డిని నేడు శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో అధికార పక్ష సభ్యులూ, ప్రతిపక్ష సభ్యులూ విమర్శించారు.

సభలో సలు పాయింట్ అఫ్ ఆర్డర్లు వచ్చాయి మంత్రిపై సభాధిక్కారణ నేరం, సభను మోసగించినట్టు ఆరోపించబడింది.

1976 సంవత్సరపు పంచాయతీ సమితులు, జిల్లా పరిషద్‌ల (రెండవ సవరణ) చట్టం అమలులోకి తీసుకరాలేదని, అందువల్ల సవరించబడిన చట్టం అమలులోకి రేగానే ఈ సంస్థలకు ఎన్నికలు జరిపే విషయం పరిశీలించబడుతుందని మంత్రి అన్నప్పుడు ఈ గందరగోళం ఏర్పడింది. సవరించిన చట్టం ప్రకారం ఈ సంస్థలకు వచ్చే మేనెలలో ఎన్నికలు జరిగే దీ లేనిది చెప్పలేమన్నారు. పంచాయితీరాజ్ సంస్థల నమూనాపై ఇటీవల నియమించబడిన అశోక్ మెహతా కమిటీ సూచనలను ప్రభుత్వం తెలుసుకో గోరుతున్నదన్నారు.

మంత్రి ఈ ప్రకటన చేయగానే ఉభయ పక్షాలకు చెందిన ఎలువురు సభ్యులు సభను ప్రభుత్వం మోసం చేస్తున్నదని అన్నారు.

సవరణ చట్టం అమలులోకి వచ్చే తేదీలను ప్రకటించడానికి సభ యిచ్చిన అధికారాన్ని ప్రభుత్వం దుర్వినియోగం చేయడానికి ప్రయత్నిస్తున్నదని శ్రీ యు తు లు ఎ. శ్రీరాములు, వంకా సత్యనారాయణ, ఎం. నాగిరెడ్డి, ఓంకార్, కోనా ప్రభాకరరావు తదితరులు విమర్శించారు. సంవత్సరంన్నర క్రితం ఉభయసభలు ఆమోదించిన సవరణ చట్టాన్ని యిప్పటికీ ప్రభుత్వం ఎందుకు ప్రకటించలేదని వారు నిర్దిష్టంగా అడిగారు. ఎన్నికల నిర్వహణకు నిబంధనలు, వడ్డీ రూపొందించి తగు విధంగా గెజిట్‌లో ప్రచురించిన తరువాత కూడా ప్రభుత్వం నిద్ర పోగలుగుతుందా? అని సభ్యులు ప్రశ్నించారు. ఈ చట్టం అమలులోకి వచ్చే తేదీని ప్రకటించడానికి ప్రభుత్వానికి సమయం యివ్వడమంటే, అవసరమైన నిబంధనలు రూపొందించడానికి ప్రభుత్వానికి అవకాశ మివ్వడమేనని వారు చెప్పారు. ప్రభుత్వంపై విశ్వాసముంచి చట్టాన్ని ప్రకటించే అధికారాన్ని సభ యిచ్చింది. అయితే ప్రభుత్వం సభను మోసగిస్తున్నదని వారు విమర్శించారు.

పంచాయతీ సంస్థలకు వచ్చే మే నెలలో ఎన్నికలు జరుగుతాయనీ, అయితే ఏ నిబంధన క్రింద జరుగుతాయో యింకా నిర్ణయించవలసివుందని మంత్రి అన్నారు. ఎన్నికల పాయింట్ ఆఫ్ ఆర్డర్లు వచ్చినా యింతకన్నా మించి మంత్రి సమాధానమివ్వలేదు. ఈ విషయంలో ప్రభుత్వం నిస్తబ్దంగా వుండటం సభాధిక్కారణ క్రిందికి వస్తుందో లేదో సభ న్యాయ పరిశీలించనిదే చెప్పలేనని స్పీకర్ శ్రీ దశరథరామిరెడ్డి అన్నారు.

అర్స్‌కు సంజాయిషీ నోటీసు

న్యూఢిల్లీ, డిసెంబరు 28

కర్నాటక మంత్రివర్గం నుండి శ్రీ అజీజ్‌సైత్‌ను తొలగించాలనే అదేశాన్ని చిక్కరించటంతోపాటు పోటీ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీని శ్రీ దేవరాజ్‌అర్స్ నిర్వహిస్తున్నారని కాంగ్రెసు అధ్యక్షులు బ్రహ్మానందరెడ్డి ఆరోపించారు.

ఈ ఆరోపణలపై ఎందుకు క్రమశిక్షణా చర్యలు తీసుకోరాదో తెలియ చేయవలసిందిగా కోరుతూ శ్రీ అర్స్‌కు యీ రోజు సంజాయిషీ నోటీసు జారీ చేశారు. పార్టీ అధ్యక్షునియొక్క, సంస్థయొక్క ప్రతిష్ఠను దెబ్బ తీయటమే గాక శుక్రవారం నాడు మాండ్యలో జరగవలసిన పి. సి. సి. జనరల్ బాడీ సమావేశ బహిష్కరణకు ప్రోత్సహిస్తున్నారని శ్రీ అర్స్ పై ఆరోపణ చేశారు. పైగా కర్నాటకలో పార్టీ వ్యతిరేక కార్యకలాపాలను శ్రీ అర్స్ కొనసాగిస్తున్నారని సంజాయిషీ నోటీసులో పేర్కొన్నారు.

శ్రీ అర్స్‌ను పార్టీ సభ్యత్వం నుండి యిప్పటికే సస్పెండ్ చేయటం జరిగింది.

సంజాయిషీ నోటీసులో పార్టీనుండి బహిష్కరించబడనీ వస్తుందని పేర్కొనటం జరిగిందని ఎ. ఐ. సి. సి ప్రధాన కార్యదర్శి శ్రీ వి. బి. రాజు అన్నారు.

సంజాయిషీ నోటీసుకు సమాధాన మిచ్చేందుకు గాను శ్రీ అర్స్‌కు 15 రోజుల వ్యవధి నిచ్చారు. శ్రీ అర్స్‌పై అధ్యక్షులు తీసుకున్న చర్యను కార్యవర్గం పరిగణనలోకి తీసుకున్నదని శ్రీ రాజు తెలిపారు.

అర్స్ ఆరోపణ!

న్యూఢిల్లీ, డిసెంబరు 2

శ్రీ బ్రహ్మానందరెడ్డి, శ్రీ చవాన్‌లు ప్రజాస్వామిక పనివిధాన, సమిష్టి నాయకత్వం గూర్చి మాట్లాడుతూనే కాంగ్రెసును చీల్చుతున్నారని కర్నాటక ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ్‌అర్స్ నేడు ఆరోపించారు.

కాంగ్రెస్ నుండి తనను సస్పెండ్ చేయడం, దేశంలోని కొద్ది కాంగ్రెస్ ప్రభుత్వాలలో ఒకటైన తన ప్రభుత్వం సుస్థిరత కొనసాగింపుపై దానిఅనివార్యమైన ప్రభావం గూర్చి శ్రీ అర్స్ మాట్లాడుతూ, వారు [కాను, చవాన్] తమ "స్వార్థ ప్రయోజనాలకు" సంబంధించిన కాంగ్రెస్ వారినే పరిరక్షించుకోజూస్తున్నారని వారి చర్యవల్ల సన్నష్టమౌతున్నదని అన్నారు.

హడావుడిగా ఏర్పాటు చేసిన పత్రికా గోష్ఠిలో, అంతకుముందే తయారు చేసిన ప్రకటన చదువుతూ, కాంగ్రెస్ అధ్యక్షుడు, ఆయన మిత్రులు నడుపుతున్న ద్వేషపూరిత, ముఠా రాజకీయాలను పరిశీలించేటప్పుడు, కార్యవర్గానికి శ్రీమతి ఇందిరాగాంధీ ఇటీవల రాజీనామా చేయడాన్ని దృష్టిలో వుంచుకోవా అన్నారు.

కాంగ్రెస్ ప్రధాన ప్రవాహం నుండి, సంస్థవనినుండి ఆమెను వేరు చేయడానికి కాంగ్రెస్ అధ్యక్షులు ప్రయత్నించినందున పార్టీలో వాతావరణం కలుషితమైన పరిస్థితిలో శ్రీమతి గాంధీ రాజీనామా చేశారని శ్రీ అర్స్ అన్నారు.

శ్రీ అజీజ్‌సైత్‌ను మంత్రివర్గం నుండి తొలగించాలని తనను కోరడం తనపై చర్య తీసుకునేందుకు సాకు మాత్రమేనని శ్రీ అర్స్ చెప్పారు.

టెలిగ్రాంపై ఆధారపడి నేను చర్య తీసుకోవాలని వారు ఆశించారా? వారినో వీరినో తీసివేయమని కాంగ్రెస్ అధ్యక్షులు కేవలం టెలిగ్రాం పంపినాడట అని అన్నారు.

"అతడు (శ్రీ రెడ్డి) నియంత" అని ఉద్రేక స్వరంతో శ్రీ అర్స్ అన్నాడు.

శ్రీ సైత్ చేసిన పాపమేమిటి? అని ప్రశ్నించారు.

తనకు శాసనసభలో ఇప్పటికీ మెజారిటీ వుందని ఒక ప్రశ్నకు జవాబుగా శ్రీ అర్స్ చెప్పారు.

కాంగ్రెస్‌నుంచి చెడ్డపత్తున పైదొలుగుతారా అని ప్రశ్నించగా, ఆ విషయం దేవుడికే తెలియాలన్నారు. ఏ ఏ పక్షాన వుండే ప్రయోజనమో తర్వరలో వారు గుర్తిస్తారు. తెలివి సమస్య ఓట్లను సంపాదించడం అన్నారు.

క్రీడారంగం

జూనియర్ బాలురకు వేల మీటర్ల పరుగులో కొత్త రికార్డు స్థాపన

తిరుపతి, డిసెంబర్ 28

ఈరోజు ఇర్కిండ ప్రాంతపైన 23 వ జాతీయ స్కూల్ ఆటల పోటీలలో బీహార్‌కు చెందిన అరవిందకుమార్ 3000 మీటర్ల పరుగుపందెంలో జూనియర్ బాలుర కు సంబంధించి నూతన రికార్డును స్థాపించాడు.

అలాగే యితరపరుగు పందాలలో కూడా కేరళ, పంజాబ్, పశ్చిమబెంగాల్ బాలికలు గత రికార్డులను మెరుగు పరిచారు.

అరవిందకుమార్ 3000 మీటర్లను 8 నిమిషాల 47.5 సెకండ్లలో పరిగెత్తారు. 1976 లో 9 నిమిషాల 14 సెకండ్లలో పరిగెత్తి అప్పటి రికార్డు స్థాపించిన ఢిల్లీకి చెందిన సుదర్శన్‌కు ద్వితీయ స్థానం లభించింది.

800 మీటర్ల సీనియర్ బాలికల పోటీలో కేరళకు చెందిన అపీన్ 2 నిమిషాల 2.06 సెకండ్లలో పరిగెత్తి గత రికార్డును మెరుగు పరిచారు. అలీస్‌తో పోటాపోటీగా పరిగెత్తిన పంజాబ్‌కు చెందిన మోహిందర్ ద్వితీయ స్థానం సంపాదించారు.

800 మీటర్ల పరుగు జూనియర్ బాలికల విభాగంలో కేరళకుచెందిన పాలాబాల్ ప్రథమ స్థానం, మహారాష్ట్రకుచెందిన మీనాటూస్ ద్వితీయ స్థానం సంపాదించారు.

కర్నాటక

(1 వ పేజీ తరువాయి)

చేయాలని మరో వీరుగురు కర్నాటక శాసన సభ్యులు నేడు డిమాండ్ చేశారు.

ఇప్పటివరకు 107 మంది శాసనసభ్యుడు మంత్రివర్గం రద్దును కోరారని గవర్నర్ శ్రీ గోవిందనారాయణ్ ఎత్తికా విలేకరులకు తెలిపారు. వీరిలో 59 మంది కాంగ్రెసు, 43 మంది జనతా, 4 గురు మహారాష్ట్ర ఏకీకరణ సమితి, ఒక డి. యం. కె సభ్యులు వున్నారు.

217 మంది సభ్యులు ఉండవలసిన శాసనసభలో 11 సీట్లు ఖాళీగా వున్నాయి.

స్పీకర్ శ్రీమతి నాగరత్నమ్మ కూడా రెజిగ్నేషన్ చేసి క్రమశిక్షణాయుత కాంగ్రెసు కార్యకర్తగా కాంగ్రెసు అధ్యక్షుని క్రమశిక్షణకు కట్టుబడి వుంటానని చెప్పారని శ్రీ నారాయణ్ అన్నాడు.

ఈరోజు గవర్నర్‌ను కలుసుకున్న ఏడుగురు సభ్యులలో ఇద్దరు కాంగ్రెసు సభ్యులు, ఒక జనతా సభ్యుడు, మహారాష్ట్ర ఏకీకరణ సమితి సభ్యులు నలుగురు తరవున ఇద్దరు వున్నారు.

ఇంతవరకు ఢిల్లీకి ఎటువంటి నివేదికను పంపించలేదని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. కనీసం యీ రోజైనా పంపిస్తారా? అన్న ప్రశ్నకు జవాబిస్తూ "అవిరంగా చెప్పటం దాలకష్టం! వివిధ అంశాలను యింకా పరిశీలిస్తూనేవున్నాను"అని తెలిపారు.

సదస్సు

[1 వ పేజీ తరువాయి]

వాడు.

చీరిక వాడును గురించి బహిర్గతం చేయాలని, గేరికవాడుల చెంత చెళ్ళిన సీనియర్ కాంగ్రెస్‌వాదులను చీరికవాడుకు సహాయపడవలసిన అర్థించాలని శ్రీ రాజ బహదూర్ తన ప్రకటనలో పేర్కొన్నాడు.

గత ఎన్నికలలో పార్టీ ఓటమికి కారణమైన నిరంకుశ ధోరణులకు ఢిల్లీ సదస్సు దారితీస్తుందని శ్రీ కరణ్‌సింగ్ తన ప్రకటనలో పేర్కొన్నాడు. ఈ నిరంకుశ ధోరణులు పార్టీని మాత్రమే కాక దేశంలో ప్రజాస్వామ్యాన్ని కూడా నిర్వీర్యం చేస్తాయని ఆయనన్నాడు.

పార్టీ అధ్యక్షులు, పార్లమెంటరీ పార్టీ నాయకులు నిన్న సంయుక్తంగా చేసిన ప్రకటనకు లోక్‌సభ మాజీ స్పీకర్ శ్రీ బలిరామ్‌భగత్ పూర్తి తోడ్పాటును ప్రకటించారు. ఢిల్లీ సదస్సులో పాల్గొనవర్తని ఆయన కాంగ్రెస్ వాదులను కోరాడు.

పార్టీ నిబంధనావళికి పూర్తి వ్యతిరేకమైన ఢిల్లీ సదస్సును తానువ్యతిరేకిస్తున్నానని బీహార్ కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నాయకులు శ్రీ రామానంద్ యాదవ్ ప్రకటించారు.

ఈ సంవత్సరం లోక్‌సభ, శాసనసభ ఎన్నికలలో పార్టీ ఓటమికి కారణమైన శక్తులే ఈ సదస్సు వెనుక సమీకృతమవుతున్నాయని ఆయన విమర్శించారు.

రాష్ట్రంలో 64 మంది ఎ.ఐ.సి.సి సభ్యులలో 30 మంది మాత్రమే బహుశా ఢిల్లీ సదస్సుకు హాజరు కావచ్చునని, 119 మంది కాంగ్రెస్ శాసన సభ్యులలో రెండు వందలు మంది కేంద్ర నాయకత్వాన్ని బలపరుస్తున్నారని తెలిపారు.

ఢిల్లీ సదస్సు పార్టీలో చీలికనుసృష్టించగలదని ఢిల్లీ సి. సి. సి. మాజీ అధ్యక్షులు శ్రీ ముస్తాఫా అహ్మద్ ప్రకటించారు.

పరదరాజన్ నాయర్ విజ్ఞప్తి

శ్రీమతి గాంధీ మద్దతుదారులు ఏర్పాటు చేసిన ఢిల్లీ సదస్సులో పాల్గొన వలదని కేరళ సి సి సి అధ్యక్షులు శ్రీ యస్. పరదరాజన్ నాయర్ నేడు రాష్ట్రంలోని కాంగ్రెస్ వాదులను కోరారు.

కాంగ్రెసును చీల్చి నిర్మించు హస్తగతం చేసుటకొందుకు శ్రీమతి గాంధీ, అమెరికన్లకు దాసులు చేస్తున్న యత్నంలో భాగమే ఢిల్లీ సదస్సు అని ఆయన పేర్కొన్నారు.

జైల్‌సింగ్ ప్రకటన

శ్రీమతి గాంధీపై జనతాపార్టీ చేస్తున్న విమర్శనే కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ బ్రహ్మానందరెడ్డి, పార్లమెంటరీ పార్టీ నాయకులు శ్రీ వై. బి. చవాన్‌లు చేశారని పంజాబ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ జైల్‌సింగ్ ఒక ప్రకటనలో విమర్శించారు.

గత కొంత సంవత్సరాలుగా గాలికి వదలివేయబడిన ఉమ్మడి నాయకత్వ సూత్రాన్ని, పార్టీలో ప్రజాస్వామ్య వనివిధానాన్ని పటిష్టపరచేందుకుగానూ శ్రీ బ్రహ్మానంద రెడ్డి, శ్రీ చవాన్ వెనుక నమీకృతం కావాలనిందిగా చిత్తశుద్ధిగల కాంగ్రెసు వాదులు ముగ్గురు పార్లమెంటు సభ్యులు శ్రీయుతులు యం. వి. కృష్ణప్ప, ముల్కా గోవిందరెడ్డి, తుంనిదాస్‌లు విజ్ఞప్తి చేశారు.

పసంతసాధే

మహారాష్ట్రనుండి వందమంది కాంగ్రెసు వాదులలో సహా ఢిల్లీ సదస్సుకు మొత్తం 5 వేల మంది కాంగ్రెసు వాదులు హాజరు కాగలరని తాను భావిస్తున్నట్లు పార్లమెంటు సభ్యులు శ్రీ వసంత సాథే ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

భారీ ఇంజనీరింగ్ ప్రాజెక్టుకు ఆమోదం లభించని స్థితి

హైదరాబాద్, డిసెంబరు 28

రు. 20 కోట్ల ఖర్చుతో కృష్ణాజిల్లా కొండపల్లి వద్ద తిరువూరు రైల్వే హార్బర్ బ్రిడ్జి సమీపంలో నెలకొల్పు దలచిన భారీ ఇంజనీరింగ్ ప్రాజెక్టుకు యింకా కేంద్రం నుండి అనుమతి లభించలేదని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు యీ రోజు శాసనమండలిలో శ్రీ వై. వి. కృష్ణారావు, శ్రీ రోశయ్య, శ్రీ కోటేశ్వరరావు తదితరుల ప్రశ్నకు జవాబుగా తెలిపారు.

ఈ ప్రాజెక్టు వల్ల వెయ్యి మందికి ఉపాధి లభిస్తుందన్నారు.

ఆంధ్రప్రదేశ్ పరిశ్రమల అభివృద్ధి కార్పొరేషన్ యీ భారీ ఇంజనీరింగ్ ప్రాజెక్టును నెలకొల్పే ప్రతిపాదన చేసింది. కేంద్రప్రభుత్వ రంగానికి చెందిన లోహం ఇంజనీరింగ్ కన్‌సర్టెంట్‌లో పాంకేతిక నివేదికను సమర్పించింది.

ఈ నివేదిక ప్రాతిపదికగా 1977 ఫిబ్రవరిలో రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధి సంస్థ అనుమతి కొరకు దరఖాస్తు పెట్టింది. సాంకేతిక పరిజ్ఞానాన్నిఅందించేందుకు సహకరించగల సంస్థకోసం ప్రస్తుతం అహ్వానిస్తామని ముఖ్యమంత్రి చెప్పారు.

నగరంలో సినిమాలు

శ్రీనివాస	అనగనగా ఒకరాజు
వరప్రసాద్	పిల్లా పిడుగా
రాజకుమారి	నన్ను ప్రేమించు
మాధురి	రివాల్వర్‌రాణి
శ్రీకృష్ణమహల్	దేవతలలా దీవించండి
లీలామహల్	సిస్టర్ అంజి రూథ్
నవరంగ్	హత్యారా
జైహింద్	మంచి మిత్రులు
అన్నపూర్ణ	అత్మీయులు
అప్సర	యమగోల
లక్ష్మి	మొరలోడు
వినోదా	యువ్వనం మురిపించింది
విజయా	అమరదీపం
కనకదుర్గ	బలేమొనగాడు
మధ్యాహ్నం గం: 11.30	
నాగ	కలలతో దొరకర్
మేనక	విమల
ఉర్వశి	దాండీ సోనా
శాంతి	హం కిసీసే కమ్ నహీ
	జూపలరీఫ్
మధ్యాహ్నం గం: 12.00	
కళ్యాణచక్రవర్తి	బోర్ మ దామె చో
రామా	ది గ్రేట్ పేటిర్
అలంకార్	దేవతలలా దీవించండి
దుర్గాకళామందిరం	మృగయా
వెంకటేశ్వర	కళత్ర హీనులు
	లక్షాధికారి
పటమట	
జ్యోతిమహల్	దొంగలకు దొంగ
మోహన్‌దాస్	సంపూర్ణరీర్దయాత్ర
దుర్గామహల్	చిల్లరకొట్టు చిట్టెమ్మ
రామకృష్ణ	హంతకులు దేవాంతకులు
గుణదల	
ఎంగోపాలి	ఆకవిరాముడు
పోరంకి	
శ్రీనివాస	మకరమ్మం

కాంగ్రెసు

[1 వ పేజీ తరువాయి]

వ్యాయంగా ఎన్నికలనిర్వహించడంసాధ్యం కాకపోవచ్చుననే అభిప్రాయాన్ని కార్యవర్గం వ్యక్తం చేసింది.

ఓటరుకుగల ఓటుహక్కు లేకుండా చేయటాన్ని నిరోధించడం ప్రతిపక్ష పార్టీగా కాంగ్రెస్ కర్తవ్యమని కార్యవర్గం భావించింది. దీనిని నిరోధించేందుకు కాంగ్రెసు వాదులు ప్రయత్నాలు చేయాలని కార్యవర్గం కోరింది.

ఎన్నికల అవకతవకలకు సంబంధించి సమాచార సేకరణకు డాక్టర్ శంకర్‌దయాల్ శర్మ, శ్రీ ప్రియరంజన్‌దాసుమున్షీలతో కమిటీని నియమించాలని కార్యవర్గం నిర్ణయించింది.

సమావేశాలు జయాలు చేసిన పార్టీ ఆర్థిక విధాన ప్రకటనని కార్యదర్శి కార్యక్రమం ముసాయిదాను కార్యవర్గం పరిశీలించింది. ప్రకటనను ఖరారుచేయడం గాను శ్రీ వి. సుబ్రహ్మణ్యం, శ్రీ సి. ఎ. స్టీఫెన్, శ్రీ దాసమున్షీ, శ్రీ స్వరణ్‌సింగ్, శ్రీ కె. వి. సంగ్‌లతో కమిటీని నియమించారు.

రాయినూరు చేసినవారు బిహార్ మిగతా సభ్యులంతటు సమావేశంలో పాల్గొన్నారు.

పతాకావిష్కరణకు శ్రీమతి గాంధీ హాజరు

భారత జాతీయ కాంగ్రెసు 92 వ జన్మదినోత్సవం సందర్భంగా యిర్కుడి ఎ. ఐ. సి. సి. ప్రధాన కార్యాలయంలో జరిగిన పతాకావిష్కరణలోపాల్గొనటానికి మాజీప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ హాజరయ్యారు. కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ బ్రహ్మానందరెడ్డి పతాకాన్ని ఆవిష్కరించగా శ్రీమతిగాంధీ పార్టీ కార్యకర్తలు నినాదాలు చేయడమన్నారు.

కాంగ్రెస్ అధ్యక్షులు బ్రహ్మానంద రెడ్డి, పార్లమెంటరీపార్టీ నాయకులు శ్రీ వై. బి. చవాన్ ప్రధాన కార్యదర్శులు శ్రీయుతులు బి. వి. రాజు, కె. సి. పంత్‌లు వున్నారు.

కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రసంగిస్తూ కాంగ్రెస్ పార్టీలో ఐక్యతను, క్రమశిక్షణను పాటించవలసిన ఆవశ్యకతను వివరించారు.

పతాకావిష్కరణ ఉత్సవం అనంతరం శ్రీమతిగాంధీ, బ్రహ్మానందరెడ్డిలు పరస్పరం లభించనందులు తెలుపు చేసుకొని రెండు మాటలు మాట్లాడుకున్నారు. తరవాత శ్రీ రెడ్డి కార్యవర్గ సమావేశంలో పాల్గొనటానికి వెళ్ళగా, శ్రీమతి గాంధీ తన నివాసంలో వారుండే వెళ్ళిపోయారు.

కరణ్ సింగ్ విజ్ఞప్తి

కాంగ్రెసు కోశాధికారి డాక్టర్ కరణ్ సింగ్ నెహ్రూ వర్ధంతి ఒక ప్రకటన చేస్తూ శ్రీమతిగాంధీ మద్దతుదారులు చేస్తూనుచేసే సమావేశానికి హాజరు కావద్దని కాంగ్రెసు నాయకులను విజ్ఞప్తి చేశారు. పార్టీ క్రమశిక్షణ నిమిత్తం పార్టీని చీల్చడానికి ఈ సదస్సును ఉద్దేశింపబడిందని తెలిపారు.

శాసనమండలి నుండి ప్రతిపక్షాల వాకౌట్

సమగ్రవిద్యాబిల్లుప్రతిపాదనకు ముఖ్యమంత్రి తిరస్కృతిఫలితంగా

(విశాలాంధ్ర విలేకరి)

హైద్రాబాద్, డిసెంబరు 28

సమగ్ర విద్యా బిల్లుకు కాలదోషం పట్టకుండా ప్రస్తుత సమావేశంలోనే ప్రవేశపెట్టాలన్న డిమాండ్‌ను ముఖ్యమంత్రి తిరస్కరించినందుకు నిరసనగా నేడు శాసన మండలినుండికమ్యూనిస్టు సభ్యులు, ఉపాధ్యాయ ప్రత

సస్పెండ్‌చేసిన అధికారుల తిరిగి నియామకం?

శాసనసభలో కమ్యూనిస్టుసభ్యుల చయాందోళనలు

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, డిసెంబరు 28

తుపానుబాధితుల సహాయక కార్యక్రమాల సందర్భంగా అవినీతి, అక్రమాలకు పాల్పడి నందుకు యిటీవల సస్పెండ్ చేసిన అధికారులను వలకుండి తక్కిన వ్యక్తులనుండి వస్తున్న వత్తిళులకు లోనై తిరిగి పుచ్చుగాంలో తీర్చుకోవచ్చునని కమ్యూనిస్టు సభ్యులు శ్రీ ఎం. నాగిరెడ్డి, శ్రీ వంకా సత్యనారాయణ నేడు శాసన సభలో ఆందోళన వ్యక్తంచేశారు.

సస్పెండ్ చేయబడిన ఈ అధికారులపై విచారణ పూర్తయ్యేంతవరకూ సస్పెన్షన్ వుత్తర్వులను ఉపసంహరించుకోవడం జరుగదని మంత్రి హామీ యివ్వాలని ప్రశ్నోత్తరాల సమయంలో వారు డిమాండ్ చేశారు.

ప్రతిపక్ష నాయకుడు శ్రీ అయ్యన్నపాత్రుడు [తెలుగు] మాట్లాడుతూ "ఈ అధికారులను ప్రభుత్వం సస్పెండ్ చేయడాన్ని విమర్శించారు.

శ్రీ సి. వి. రావు(ఇం)ప్రధాన ప్రశ్నకు విద్యా, సహాయ పునరావాస కార్యక్రమాల శాఖ మంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావు సమాధానమిస్తూ సస్పెండ్ చేయబడిన అధికారుల జాబితాను, వారు చేసినట్లు చెప్పబడుతున్న అవినీతికర చర్యలను వివరించారు.

అయితే వీరిపై విచారణ పూర్తయ్యేంతవరకూ సస్పెన్షన్ వుత్తర్వులను ఉపసంహరించుకోవడం జరగదని మంత్రి హామీ ఇవ్వలేదు.

స్పీకర్ శ్రీ ఆర్. నరసరామిరెడ్డి కూడా జోక్యం చేసుకొని సభ్యులు డిమాండ్ చేసినట్లుగా అలాంటి హామీ యివ్వవచ్చునని అన్నారు.

ఎలాంటి అవకతవకలు జరిగినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకోవలసిందిగా జిల్లా కలెక్టర్లకు ప్రత్యేక ఆదేశాలు పంపాలని మంత్రి చెప్పారు

జిల్లా కలెక్టర్ల కార్యాలయాల్లో నిఘా విభాగాలు యిప్పటికే పనిచేస్తున్నాయని అందువల్ల విడి కమిటీలను నెలకొల్పాల్సిన అవసరం లేదని శ్రీ అయ్యపరెడ్డి మంత్రి చెప్పారు.

తుపాను బాధితుల సహాయక కార్యక్రమాలలో అవినీతి, అక్రమ చర్యలను పాల్పడి నందుకు సస్పెండ్ చేయబడిన అధికారుల జాబితా:

గుంటూరు జిల్లా కాస్టాస్టికర్ అసిస్టెంట్ సి. వెంకటరత్నం, నర్సాపాడు సమితి ఎం. ఎం. ఓ. - కె. సాంబశివరావు, నరసాపాడు బి. డి. ఓ. యం. సీతారామరెడ్డి, గుంటూరు జిల్లా లామ్ గ్రామ మున్సిఫ్- పాలింట్ల శ్రీరాములు, నర్సాపాడు గ్రామ మున్సిఫ్- డి. సీతారామిరెడ్డి, గుంటూరు జిల్లా పిడుగురాళ్ల గ్రామ మున్సిఫ్.గోగినేని అప్పారావు, వెలగండ్ల గ్రామ మున్సిఫ్- కె. వెంకట్రామిరెడ్డి, వెలగండ్ల గ్రామ కరణం, కె. వి. రాధాకృష్ణమూర్తి, నర్తెనపల్లి జిల్లా రాగణపేట గ్రామ మున్సిఫ్- పి.హెచ్. రామిరెడ్డి, రేపల్లె జిల్లా కె సత్తెనపల్లి గ్రామాభివృద్ధి అధికారి ఎస్. హనుమంతరావు, గుంటూరు జిల్లా అన్నవరం గ్రామ మున్సిఫ్ కె. సత్యనారాయణ, దాసరి జిల్లా పెదపులుగువారిపాలెం గ్రామ మున్సిఫ్ అళ్ళం సుంకర రామిరెడ్డి దాసరి జిల్లా అల్లూరు కరణం- వి. రామకృష్ణారావు, రేపల్లె జిల్లా భట్టిప్రోలు గ్రామ మున్సిఫ్- అబ్దుల్ రజాక్ రేపల్లె జిల్లా అత్తోలి గ్రామ మున్సిఫ్- అబ్దుల్ కాదర్, నర్సాపాడు జిల్లా మేడికొండూరు కరణం. టి. వెంకటేశ్వరరావు.

నిర్లక్ష్య అధికారికి శ్రీమండలిసమర్థనకు పలువురి విమర్శ

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, డిసెంబరు 28

శాసనసభ్యుని లేఖకు సమాధానం కూడా యివ్వని అధికారిని సమర్థించినందుకు విద్యా, సహాయ పునరావాసశాఖల మంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావు నేడు శాసన సభలో పలువురు విమర్శలకు గురయ్యారు.

ఒక దశలో స్పీకర్ శ్రీ దశరథరామిరెడ్డి కూడా మంత్రి సమాధానం సంతృప్తికరంగా లేదని వ్యాఖ్యానించారు. సమాధానాన్ని సభలో చదివే ముందు మీరు దానిని చూశారో లేదో నాకు తెలియదు అని కూడా ఆయన మంత్రి నుద్దేశించి అన్నారు. సమాధానం సంతృప్తికరంగా తయారు చేయనందుకు దాదాపుగా ఎవరి చర్య తీసుకోవాలని స్పీకర్ మంత్రికి సూచించారు. శాసనసభ్యుడు చేసిన అవినీతి అధికారులు సమాధానాలివ్వని సందర్భాలు అనేకం వున్నాయని ఆయన అన్నారు.

అంతకు ముందు శ్రీ సి. వి. కె. రావు ప్రశ్నకు మంత్రి శ్రీ కృష్ణారావు సమాధానమిస్తూ శ్రీ సి. వి. కె. రావు కోరినట్లుగా సహాయ కార్యక్రమాలకు ఆ జిల్లాల ప్రభుత్వ ఉత్తర్వులు కాపీలను తూర్పు గోదావరి జిల్లా కలెక్టరు పంపలేదని చెప్పారు.

సాధారణ అదేశం ప్రకారం అవసరమనుకొన్న చర్యలు తీసుకొనే దానికి ప్రభుత్వం కలెక్టర్లకు అధికారమిచ్చిందని నవంబర్ 23.27 తేదీల మధ్య ప్రభుత్వ స్టాండింగ్ వుత్తర్వుల ప్రకారం కలెక్టర్ సహాయాన్ని అందించేందుకు చర్యలు తీసుకుంటున్నారని, అందువల్ల శాసనసభ్యునికి ప్రభుత్వ వుత్తర్వుల కాపీలను అందజేయడానికి వీలులేదని కలెక్టర్ శ్రీ సి. వి. కె. రావుకు తెలిపారని మంత్రి సమాధానమివ్వారు.

ఈ సమాధానం సభలో గందరగోళానికి దారి తీసింది. తూర్పుగోదావరిజిల్లా కలెక్టర్ తాను అధికుడనన్న దోరణితో వ్యవహరిస్తున్నారని శ్రీ సి.వి.కె. రావు అన్నాడు.

ఇలాంటి సంఘటనలు జరగడం యిది మొట్టమొదటి కాదని, తరచు జరుగుతున్నాయని కమ్యూనిస్టుపక్ష నాయకులు శ్రీ వి. కృష్ణ అన్నారు. ప్రభుత్వం వీటిని దృష్టిలో ఉంచుకొని యిలాంటి అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరాడు.

అక్టోబరు విప్లవ వార్షిక ప్రత్యేక తపాలా బిళ్ళ

న్యూఢిల్లీ, డిసెంబరు 28

అక్టోబరు బోల్షెవిస్టు విప్లవ 60 వ వార్షికోత్సవ సంస్మరణ తపాలాబిళ్ళను తంతి తపాలా శాఖ డిసెంబరు 30 న విడుదలచేయనున్నది.

సికిందర్ భక్త్‌పై కేసుల ఎత్తివేత

న్యూఢిల్లీ, డిసెంబరు 28

కేంద్రమంత్రి శ్రీ సికిందర్ భక్త్‌పై గిలి ఉక్కు, అక్రమ అమ్మకాలు, కానుకోలను పంబంధించిన కేసులను ఢిల్లీ పాటియాల సంఘం ఉపసంహరించు కొన్నది.

కేసును ఉపసంహరించుకొనేందుకు సి. ఆర్. పి. సి 321 సెక్షన్ క్రింద పబ్లిక్ ప్రాసిక్యూటర్ కాళలు చేసిన దరఖాస్తును మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కె. ఎస్. బురానా అనుమతించారు.

శ్రీ సికిందర్‌భక్త్ 1959-64 కాలంలో ఢిల్లీ కెతుం సొసైటీ మేనేజరుగా వున్నపుడు ఢిల్లీ రాష్ట్ర కేంద్ర సహకార స్టోర్స్ నుండి సొసైటీ గిలి కొనుగోలుకు సంబంధించిన ఈ కేసులోని యితర ముద్దాయిలను కూడా మేజిస్ట్రేట్ విడుదల చేశారు.

శాసన సభ్యులకు స్పీకర్ విందు నేడే

హైదరాబాదు డిసెంబరు 28

ప్రస్తుత శాసనసభ పదవీకాలం ముగుస్తున్న సందర్భంగా స్పీకర్ శ్రీ రేవూరి దశరథ రామిరెడ్డి రేపుసాయంత్రం సభ్యులకు శాసనసభలోన్స్‌లో విందు ఏర్పాటు చేశారు.

శాసనసభ సమావేశాలు 30వ తేదీవరకు కొనసాగుతాయి. అదేరోజు సాయంత్రం 4 గంటలకు మంత్రిమండలి సమావేశం ఏర్పాటు చేశారు. 5 గంటలకు కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సమావేశం ఏర్పాటు చేశారు.

జె. పి. కి రక్తశుద్ధి

బొంబాయి, డిసెంబరు 28

శ్రీ జయప్రకాష్ నారాయణ్‌కు నేడు జెస్లోక్ ఆస్పత్రిలో మళ్ళీ రక్తశుద్ధి చేశారు. ఆయన ఆరోగ్య పరిస్థితి సంతృప్తికరంగా వుందని ఆస్పత్రి వర్గాలు తెలిపాయి.

ఆసుపత్రి నుంచి నిన్న జయప్రకాష్ వచ్చిన శ్రీనారాయణ్ నేడు తిరిగి ఆస్పత్రిలో చేరారు.

తుపాన్ బాధితులకు జపాన్ సహాయం

టోక్యో, డిసెంబరు 28

దక్షిణ భారతదేశంలో తుపాను బాధితుల సహాయార్థం జపాన్ రెడ్‌క్రాస్ నేడు 7 కోట్ల 60 లక్షల ఎన్ (జపాన్ మారకద్రవ్యం) ల విలువైన వస్తువులను విమానాలలో పంపింది. అందులో ప్రధానంగా దుస్తులు, గుడారాలు, మందులు వున్నాయి.

శ్రీ నగేష్ మృతి

న్యూఢిల్లీ, డిసెంబరు 28

ఆంధ్రప్రదేశ్ మాజీ గవర్నర్, మాజీ సైనిక దళాధిపతి జనరల్ ఎస్. ఎం. శ్రీ నగేష్ స్వల్పకాలం అస్వస్థత తర్వాత నిన్న ఉదయం స్థానిక కంటోన్మెంట్ ఆసుపత్రిలో మరణించారు.

ప్రివెంటివ్ డిటెన్షన్‌కు శ్రీ చరణ్‌సింగ్ సమర్థన

న్యూఢిల్లీ, డిసెంబర్ 28

అంతరంగిక భద్రతా చట్టం [మీసా] స్థానంలో కేంద్రప్రభుత్వం తీసుకుంటలన్న ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం విచ్ఛిన్నకర, అశాంతియార ఎరిస్థితులను సృష్టించే శక్తులపై చర్యలు తీసుకొనేందుకు మాత్రమే ఉద్దేశించబడిందని కేంద్ర హోంమంత్రి శ్రీ చరణ్‌సింగ్ నిన్న తెలియజేశారు.

నూతన చట్టంలోని నిబంధనలను దుర్వినియోగం చేయనుంగా. నిరంకుశంగా అమలు చేయటానికి వీలులేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోబడ్డాయని తెలిపారు.

నూతన చట్టం అవశ్యకతను వివరిస్తూ తాను చేసిన ప్రకటనలో అయిన పై విధంగా తెలిపారు.

క్రిమినల్ ప్రొసీజర్ కోడ్(సి.ఆర్.పి.సి.) సవరణ రూపంలో తీసుకు రానున్న ఈ చట్టానికి, మీరాతగిలి లేదాను అయిన పరిచారు.

ప్రతిపాదించిన సవరణలోని నిబంధనలు ప్రివెంటివ్ డిటెన్షన్ అధికారాలను దుర్వినియోగం కాకుండా చూడటానికి ప్రధానంగా ఉద్దేశించబడ్డాయని అన్నారు.

నూతనచట్టానికి సంబంధించినదిల్లును ఇప్పటికే పార్లమెంటులో ప్రతిపాదించారు. నూతన చట్టానికి,మినహాగగల లేదాను శ్రీ చరణ్‌సింగ్ తన ప్రకటనలో క్రింద పేర్కొనగా వివరించారు.

దేశరక్షణ, భద్రతా ప్రయోజనాల దృష్ట్యా డిటెన్షన్ ఉత్తర్వులు యిచ్చే అధికారాన్ని నూతన చట్టం ప్రకారం కేంద్రప్రభుత్వానికే వుంటుంది అలాగే పరిపాలనా బహిష్కరణ లేదా వారు ఇక్కడ వుండటానికి క్రమబద్ధం చేయటానికిగాని ఉత్తర్వులు చేసే అధికారం కేంద్రానికి మాత్రమే వుంటుంది.

అయితే మీనాప్రకారం ఇటువంటి ఉత్తర్వులను రాష్ట్ర ప్రభుత్వాలు, జిల్లా మేజిస్ట్రేట్‌లు జారీచేయవచ్చు.

నిర్దిష్టంగా ఒక రాష్ట్ర భద్రతా ప్రయోజనాల దృష్ట్యా, డిటెన్షన్‌కు ఉత్తర్వులు జారీ జేసే అధికారాన్ని అందుకు సంబంధించిన రాష్ట్ర ప్రభుత్వానికి మాత్రమే పరిమితం చేయబడింది.

ఇటువంటి ప్రాంతాలలోకూడా, అయా జిల్లాం మేజిస్ట్రేట్లు రాష్ట్ర ప్రభుత్వంనుండి ముందుగా అనుమతి పొందకుండా డిటెన్షన్ ఉత్తర్వులను జారీ చేయటానికివీలులేదు.

సమాజానికి అవసరమను సరమాలు, సర్వీసుల నిర్వహణకు సంబంధించిన రంగములో మాత్రం, జిల్లా మేజిస్ట్రేట్లకు అధికారాలను జదిరీ చేయటానికి వీలుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఉమ్మడి అధికారాలు కల్పించబడ్డాయి.

నూతన చట్టంలోని డిటెన్షన్ అధికారాలు దుర్వినియోగం కాకుండా చూసే నిమిత్తం దేశరక్షణ, భద్రత, శాంతి భద్రతలు అను వాటాలను కూడా స్పష్టంగా నిర్వచించడం జరిగింది.

తుపానులు లేదా మారణాయుధాలనుపయోగించే కార్యకలాపాలు, హింసాత్మక చర్యలద్వారా ప్రభుత్వాన్ని కూలద్రోయటానికి ఉద్దేశించి జరిగిన కార్యకలాపాలు దేశరక్షణ, భద్రత అనుభావన పరిధిలోకి వస్తాయి.

అత్యంతర కరమైన నాలుగురకాల కార్యకలాపాలు శాంతి భద్రతలకు భంగకరమైన చర్యలుగా పేర్కొనడం జరిగింది.

సమాజంలోని వివిధ వర్గాల మధ్య శత్రుత్వాన్ని, విద్వేషాలను రెచ్చగొట్టడం, శాంతి భద్రతలను విచ్ఛిన్నం చేయటానికి మారణాయుధాలు వినియోగించే కార్యకలాపాలకు పాల్పడటం, విద్రోహ చర్యలు, దహనకాండవంటి కార్యకలాపాలకు పాల్పడటం, భీకరమైన నేరాలలో అలవాటుగా పాల్గొనడాన్ని పై నాలుగు రకాల కార్యకలాపాలుగా పేర్కొనడం జరిగింది.

డిటెన్షన్ కారణాలపై సక్రమమైన స్వతంత్ర న్యాయనిర్ణయానికు అవకాశం వుండే విధంగా సంబంధిత బోర్డుల ఏర్పాటును సంబంధించిన నిబంధనలు రూపొందించడం జరిగింది. సంబంధిత బోర్డును, సమీక్షకు సంబంధించిన రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తులతో లేదా పదవీవిరమణ చేసిన న్యాయమూర్తులతో ఏర్పాటు చేస్తారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి వీరిని నామినేట్ చేస్తారు. సంబంధిత బోర్డు అధ్యక్షులు హైకోర్టు న్యాయమూర్తిగా పనిచేస్తున్న వారై వుంటారు.

సలహాబోర్డు ఏర్పాటు విషయంలో ప్రభుత్వ జోక్యం వుండదు.

డిటెన్షన్‌కు సంబంధించిన కేసు లన్నింటిని డిటెన్షన్ నోటీసుంతి నాలుగు వారాలలోగా సలహా బోర్డులకు నివేదించవలసివుంటుంది. డిటెన్షన్ నాటినుంచి 8 వారాలలోగా సలహా బోర్డు ఎలాంటి నివేదిక చేయకపోయి నట్లయితే డిటెన్షన్ కొనసాగించటానికి వీలు లేదు.

ఒక వ్యక్తి డిటెన్షన్‌ను సలహా బోర్డు అంగీకరించినప్పటికి, తన డిటెన్షన్‌ను పునః ఎదిరించాలని ప్రభుత్వాన్ని కోరే అవకాశం వుంటుంది. డిటెన్షన్ నిష్కర్షను ప్రభుత్వం అంగీకరించకపోతే, పునఃపరిశీలనకై తిరిగి సలహా బోర్డును కోరవచ్చు.

డిటెన్షన్ కుటుంబానికి కేంద్రం రూపొందించబోయే నిబంధనల ప్రకారం జీవనభృతిని చెల్లించే ఏర్పాటు కూడా వుంటుంది.

చట్టం అమలును సంబంధించి వార్షిక నివేదికను పార్లమెంటు ఉభయసభలే కాం, అయా రాష్ట్రాల శాసనసభలు ముందుంచబడు తుంది.

స్వరణ్ సింగ్ ప్రభృతుల సమావేశం

న్యూఢిల్లీ, డిసెంబరు 28

కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం అనంతరం వారి ప్రయత్నాలు చేస్తున్నవారు సమావేశమై తాజాపరిణామాలను గురించి చర్చించారు.

ఈ సమావేశానికి శ్రీయుతులు వి. పి. నాయక్, స్వరణ్‌సింగ్, దాదాజీ, సుబ్రహ్మణ్యం, శంకరదయాళ్‌శర్మ, కె. సి. పంత్ (అందిరా కార్యవర్గ సభ్యులు) హాజరయ్యారు.

రాజీనామా చేయబోనని రామ్‌సుభాగ్ సింగ్

ఉరుము సమావేశం అయిపోయినప్పటికి శ్రీ రామ్‌సుభాగ్‌సింగ్- ఎ.ఐ.సి.సి కార్యాలయానికి చేరుకున్నారు. తాను కార్యవర్గానికి రాజీనామా చేయబోవడంలేదని అయిన సమాచార్‌ను తెలిపారు.

అయితే శ్రీమతి గాంధీ మద్దతుదారులు ఏర్పాటుచేసిన సదస్సుకు హాజరుకాలేదనీ తెలియజేయలేదు.

అంతా, డిసెంబరు 28

కాంగ్రెస్ కార్యవర్గం నుండి శ్రీమతి ఇందిరాగాంధీ రాజీనామా చేయడం "దురదృష్టకరమైన పరిణామ"గా త్రిపురకు చెందిన 5 గురు ఎ.ఐ.సి.సి. సభ్యులు నిన్న అభివర్ణించారు.

స్వచ్ఛంద సంస్థల, ప్రజాసంఘాల సహకారం సమీకరణలో ప్రభుత్వ వైఫల్యం : శాసన సభలో శ్రీ వంకా విమర్శ

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాదు, డిసెంబరు 28

ప్రతి శాసనసభ్యుడు ఒక నెల వేతనం రు 600 లను తుపాను సహాయనిధికి తమ కనీస కర్తవ్యంగా సమర్పించాలని కమ్యూనిస్టు శాసనసభ్యులు శ్రీ వంకా సత్యనారాయణ నిన్న శాసనసభలో సూచించారు.

ఉదార విధానంతోపాటు పునర్నిర్మాణ కార్యక్రమంలో పాల్గొంటున్న వ్యక్తులు సంస్థలకు ప్రోత్సాహకరంగా ఉండే రీతిలో ప్రతి శాసనసభ్యుడు స్వయంగా నిర్మాణ కార్యక్రమాలలో పాల్గొని తొడ్పడాలని తుపాను, ఉప్పెనలపై జరిగిన చర్చలో పాల్గొంటూ శ్రీ వంకా తెలియజేశారు.

కమ్యూనిస్టు లెజిస్లేటర్లు అందరూ ఒకనెల వేతనం ముఖ్యమంత్రి సహాయ నిధికి యివ్వాలని నిర్ణయించుకున్న విషయం పాఠకులకు విదితమే.

కేంద్రం ప్రణాళికేతర నిధుల నుండి సహాయం అందించాలని కోరుతూ ఏకగ్రీవ తీర్మానానికి అన్ని పార్టీలు ముందుకు రావాలని కోరారు.

రాష్ట్రప్రభుత్వ సహాయక చర్యలను ప్రస్తావిస్తూ స్వచ్ఛంద సంస్థల, ప్రజా సంఘాల సహకారం తీసుకోవడంలో, కేంద్రం నుండి అధిక మొత్తంలో సహాయాన్ని రాబట్టడంలో ఈ ప్రభుత్వం విఫలమైందని ఆంధ్ర ప్రజానీకానికి ఏర్పడిన నష్టాన్ని పూడ్చడానికి కేంద్రం కూడా ముందుకు రాకపోవడం విచారకరమని శ్రీ వంకా సత్యనారాయణ విమర్శించారు.

పాలకూ యంత్రాంగం పైననే ఆధారపడి చివరకు తుపాను సంభవించిన జిల్లాలలో ప్రజా ప్రతినిధుల సమావేశాన్నికూడా సరైన సమయంలో ఏర్పాటు చేయలేక పోయారని, ఉదాహరణగా పశ్చిమ గోదావరి జిల్లాలో శాసన సభ్యుల సమావేశాన్ని తుపాను సంభవించిన తర్వాత సరిగ్గా నెల రోజులకుఏర్పాటు చేశారని చెప్పారు.

జరిగిన నష్టాల అంచనాలను వివరంగా అధికారులు తక్కువచేసి చూపుతున్నారని తెలిపారు.

జస్టిస్ రెమిషన్ ప్రకటించడానికి, పంటల అంచనాలు కరణాలు, మున్సిఫ్‌లు, తహసిల్దార్ల మీద ప్రభుత్వం ఆధారపడకుండా రైతుల దైన్య స్థితిని అర్థం చేసుకుని చెప్పిన అన్ని ప్రాంతాలలో ఆర్థిక స్థితిగతుల మెరుగుదలకు తోడ్పడాలని ఆయన కోరారు.

ఎలు స్వచ్ఛంద సంస్థలు ప్రజా సంఘాలు రహదారి సౌకర్యం లేని తీర ప్రాంత గ్రామాలలో పునర్నిర్మాణ కార్యక్రమాలను కొనసాగిస్తుండగా మంత్రి శ్రీ మండలి కృష్ణారావు గారికి, ఆర్. ఎస్. ఆనంద్ మార్గ్‌లు మాత్రమే కన్పించడం, అయన పాడిన దృక్పథం వెల్లడిస్తుందని శ్రీ వంకా సత్యనారాయణ విమర్శించారు.

అంతకు ముందు శ్రీ యడ్లపాటి వెంకటరావు ప్రసంగిస్తూ రైతాంగానికి సహాయక చర్యలను పెద్దఎత్తున చేపట్టాలని కోరారు.

తెనాలి తాలూకాలో రైతాంగానికి రెండవ పంటకై నిర్ధారించిన బి.ఎం ఎస్- ఋణం అతి తక్కువగా వుందని శ్రీమతి డి. ఇందిరా (ఇనలా) తెలియజేశారు. దిమ్మెం సరపరా తదితర కార్యక్రమాలలో అధికారులు నిర్వీర్యమవుతున్నారనడంలో సందేహం లేదన్నారు.

కాంగ్రెస్‌సభ్యులు శ్రీలక్ష్మణరావు, శ్రీపిడికి శ్రీరాజమూర్తి ప్రసంగిస్తూ ప్రభుత్వ సహాయక చర్యలు సంతృప్తిగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికలకు యిచ్చిన అవకాశంగా ప్రతిపక్షాలు ఖనియోగించుకుంటున్నాయని శ్రీ కె.వి.కె సత్యనారాయణరాజు ఆరోపించారు.

జనతాపార్టీ సభ్యులు శ్రీ జనార్దన రెడ్డి, శ్రీమతి ఆనందబాయి సహాయక చర్యలను యింకా అధికం చెయ్యాలని గ్రామస్థాయిలో కమిటీలను ఏర్పరచాలని సూచించారు.

ప్రతిపక్ష సభ్యుల ప్రసంగాలు వ్యక్తిగత దూషణలుగా వున్నాయని శ్రీ పాలకొల్లి పేర్కొన్నారు. శ్రీ ఒవాసి (పజ్లిన్) పేద వర్గాలకు సహాయం సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

సాగర్ ఎడమ కాల్వకు నీరు ఆగదు

రైతు ప్రతినిధులకు కమాండింగ్ ఏరియా కమిటీ చైర్మన్, మంత్రి శ్రీ పురుషోత్తమరెడ్డి హామీ

హుజూర్‌నగర్, డిసెంబరు 28

సాగర్ ఎడమ కాల్వకు ఎట్టి పరిస్థితులలో కూడా 15 రోజులు నీరు ఆపబడదని ఎడమ కాల్వ కమాండింగ్ ఏరియా డెవలప్‌మెంట్ బోర్డు చైర్మన్, మంత్రి శ్రీ పురుషోత్తమ రెడ్డి స్థానిక అధికారుల ప్రదేశంపై ఆందోళనకో వెళ్ళిన రైతు ప్రతినిధులకు హామీ యిచ్చారు.

సాగరు ఎడమకాల్వ క్రింద రెండవ పంటకు "ఆరుతడుల పెట్టి పంటలను" మాత్రమే నీళ్ళివ్వబడునని ప్రభుత్వం ప్రకటించింది. కానీ నవంబరులో వచ్చిన తుపాను, తర్వాత వర్షాలు కారణంగా కోతలు 15 రోజులు ఆలస్యం కావటం. పొలాల మెరక దుక్కులు ఏలుగా అరక పోవటంజరిగింది.

ఈ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని నవంబరు 26న జరిగిన 7వకాల్వకమాండింగ్ ఏరియా డెవలప్‌మెంటు బోర్డు సమావేశం సందర్భంగా అక్కడకు చేరిన రైతు ప్రతినిధులకు "మెరక పొలాలు, నీరు నిల్వని పొలాలు పైట్టుపైట్లు వేసుకోవాలని, నీళ్ళు దొని పల్లం పొలాల్లో వరి సాగుచేయాలని, వాటికి నీళ్ళాలు పరిందబడవని, పొలాలను బట్టి రైతులు తమ కిష్టమైన పైరు వేసుకోవాలని" మంత్రి, బోర్డు చైర్మన్ కూడా అయిన శ్రీ పురుషోత్తమరెడ్డి స్వయంగా చెప్పారు.

కానీ ఇటీవల క్రింది అధికారులు కమాండింగ్ ఏరియా కమిటీవారు డిసెంబరు 2నుండిజనవరి 10వరకు కాల్వలుకట్టేస్తామని కరపత్రాలు వేసి, తమాషా ఆయింది చేస్తున్న ప్రదేశంలో రైతాంగం చాలా ఆందోళన చెందింది.

ఆ పరిస్థితిలో మిర్యాలగూడెంలో ఏకత్ర కాల్వ రైతు సమస్య జటిలమై 20 మందితో కూడిన ప్రతినిధివర్గం 23 న హైద్రాబాద్ వెళ్ళి శ్రీ పురుషోత్తమరెడ్డిని కలసి, సమస్య తీర్మానాలను వివరించి, ఆందోళన వ్యక్తం చేశారు.

రానిపై అయన కమాండింగ్ ఏరియా అధివృద్ధి కమిటీ చైర్మన్ హోదాలో చట్టం బంధమైన అధికారులతో సంప్రదించి, ఏ పరిస్థితులలోనూ నీరు ఆపబడదని, మెరకలన్నీ తడిగట్టే వైర్లు, పల్లాల్లో వరిపైర్లు వేసుకోవాలని, కె. రోశయ్య, కె ఎస్. నారాయణ, జి. సంజీవరెడ్డి, నిన్నమనేని కోటేశ్వరరావు, కె. వెంకటేశ్వరరావులు నేరుగా ప్రకటనలు విడుదల చేశారు.

జనతాపార్టీలో చీలిక కలుగుతున్నారని విమర్శించినవారే యిపుడు జనతాపార్టీకి అనుగుణంగా వుండనట్లు పార్టీనిలువుచున్నట్టు కార్యవర్గానికి సమర్పించిన రాజీనామాలు తెలియజేస్తున్నాయని శ్రీ జి. సంజీవరెడ్డి అన్నారు.

పశ్చిమ బెంగాల్‌లో

పశ్చిమ బెంగాల్ ప్రదేశ్ కాంగ్రెస్‌కమిటీ అత్యవసర సమావేశం నిన్న ప్రతిపాదనలో వున్న ఢిల్లీ సదస్సును ఖండించింది. శ్రీమతి గాంధీముఖ "పంచేముఖత్వం, ఇందిరాగాంధీ జిందాబాద్ అనినినాదాలిస్తూకొద్దిపాటి గందరగోళం అనంతరం సభనుండి బయటికివెళ్ళిపోయింది 47మంది ఎ.ఐ.సి.సి.సభ్యుల్లో23, 12 జిల్లాలకాంగ్రెస్‌అధ్యక్షులు,కాంగ్రెస్‌ఎం.ఎల్.ఏలు 50శాతంకన్నా సదస్సుకు హాజరౌతారని సాయంత్రం జరిగిన ఎత్రిరా సమావేశంలో శ్రీ మూసుర్ ఇస్లాం వెల్లడించాడు.

ఢిల్లీ సదస్సుపట్ల సీనియర్ కాంగ్రెస్‌నాయకుల విమర్శ

న్యూఢిల్లీ, డిసెంబరు 28

శ్రీమతి ఇందిరా గాంధీ ముఖ తలపెట్టిన సదస్సు "పార్టీ వ్యతిరేక చర్య" అనీ దాని పరిణామం పార్టీ చీలికకుదారి తీస్తుందనీ శ్రీ హితేంద్ర దేశాయిలాంటి సీనియర్ కాంగ్రెస్ నాయకులు అన్నారు.

"ఈ సదస్సు పార్టీకు కాదుపరని" శ్రీ దేశాయి, శ్రీ దినూభాయిపాటు నిన్న మీడియా చేసినసందర్భ స్వతంత్రకటనలో కాంగ్రెస్ వాదులకు విజ్ఞప్తి చేశారు.

'ఇదివంటిప్పాటి వ్యతిరేక సదస్సు పార్టీ సహకారం సంస్థ చీలడానికే దారి తీస్తుంది. కాంగ్రెస్ అధ్యక్షులు, ఎ.ఐ.సి.సి. అధ్యక్షతన ప్రస్తుత యిబ్బందికర పరిస్థితుల్లో అన్ని రాష్ట్రాలలోని కాంగ్రెస్‌కమిటీలు, పార్లమెంటు లోనూ, శాసనసభల్లోనూ కాంగ్రెస్ వాదులు దాదాపుగా సమర్థించినప్పటికీ, అది నిస్సందేహంగా పుండరని ఏమర్థం అవుతుంది కాదనికి కాంగ్రెస్ వాదులకు విజ్ఞప్తి చేశారు.

శ్రీమతి గాంధీ ముఖ ఏర్పాటు చేస్తున్న జాతీయ సదస్సు "దురదృష్టకరము" అని అస్సాం కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ సి. ఎస్. తెలాన్, ముఖ్యమంత్రి శ్రీ ఎస్. సి. సిన్హా అన్నారు. ఈ సదస్సు పార్టీ సభ్యులలో గందరగోళం సృష్టించడమే కాకుండా సంస్థపై కూడా విపరీత ప్రభావాలు పడతాయని ఒక సంయుక్త ప్రకటనలో వారు తెలిపారు. ఈ సదస్సులో పాల్గొన బోరని కాంగ్రెస్ వాదులకు విజ్ఞప్తి చేశారు.

పార్టీ వ్యతిరేకం కాదు

ఈ సదస్సు పార్టీ వ్యతిరేకమైందికాదనీ, సైగాపార్టీనిలబపరిచికార్యకర్తలను చురుకుగా కదిలిస్తుందని మహారాష్ట్ర ఏనోదకాల మంత్రి శ్రీ ఎస్. కె. టిరిపుడె అన్నారు. జనతా పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలను బహిర్గతం చేయడానికి సదస్సు తగిన అవకాశం కల్గిస్తోందన్నారు.

కాంగ్రెస్ అధ్యక్షులు తన్ను ఎవరైనా ఎటువంటి సదస్సు ఏర్పాటు చేసినా అది నిబంధనలకువిరుద్ధంఅని బొంబాయి కాంగ్రెసు సెంట్రల్ సమన్వయ కమిటీ చైర్మన్ శ్రీ బి. ఎం. యూగ్నిక్ అన్నారు.

కాంగ్రెస్ కార్యవర్గానికి చేసిన రాజీనామాలు ఒత్తిడి చేయడానికి ఉద్దేశించివనేనని గుజరాత్ ఏ. సి. సి. అధ్యక్షులు శ్రీ కాంతిలాల్ ఘియా వర్ణించగా, సస్పెన్షను వటిష్టం చేయడానికి ప్రగతిశీల కాంగ్రెస్ వాదులు చేస్తున్న ప్రయత్నమని సదస్సును కాంగ్రెస్ శాసనసభా పక్ష నాయకుడు శ్రీ మాధవ్‌సింగ్ సోలాంకి చెప్పారు.

ఆంధ్రప్రదేశ్‌లో

శ్రీ అర్స్‌ను సస్పెండ్ చేస్తూ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి తీసుకున్న చర్యను హర్షిస్తూ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శులు శ్రీయుతులు ప్రగడ కోటయ్య, కె. రోశయ్య, కె ఎస్. నారాయణ, జి. సంజీవరెడ్డి, నిన్నమనేని కోటేశ్వరరావు, కె. వెంకటేశ్వరరావులు నేరుగా ప్రకటనలు విడుదల చేశారు.

జనతాపార్టీలో చీలిక కలుగుతున్నారని విమర్శించినవారే యిపుడు జనతాపార్టీకి అనుగుణంగా వుండనట్లు పార్టీనిలువుచున్నట్టు కార్యవర్గానికి సమర్పించిన రాజీనామాలు తెలియజేస్తున్నాయని శ్రీ జి. సంజీవరెడ్డి అన్నారు.

పశ్చిమ బెంగాల్‌లో

పశ్చిమ బెంగాల్ ప్రదేశ్ కాంగ్రెస్‌కమిటీ అత్యవసర సమావేశం నిన్న ప్రతిపాదనలో వున్న ఢిల్లీ సదస్సును ఖండించింది. శ్రీమతి గాంధీముఖ "పంచేముఖత్వం, ఇందిరాగాంధీ జిందాబాద్ అనినినాదాలిస్తూకొద్దిపాటి గందరగోళం అనంతరం సభనుండి బయటికివెళ్ళిపోయింది 47మంది ఎ.ఐ.సి.సి.సభ్యుల్లో23, 12 జిల్లాలకాంగ్రెస్‌అధ్యక్షులు,కాంగ్రెస్‌ఎం.

మార్కెట్ ధరలు

విజయవాడ, డిసెంబరు 28

విజయవాడ నిమోయ మార్కెటింగ్ శాఖవారి వారి కార్యాలయము ఆంధ్ర ప్రాంతములోని వివిధ మార్కెట్ల నుండి సేకరించి అందచేసిన 27-12-77 వ తేదీన వ్యవసాయ వస్తువుల ధరలు (క్వింటాలు 1 కి రూపాయలలో)

అపరాలు

	కందులు	మినుములు
గుంటూరు	—	280.00
ఒంగోలు	—	—
	పెసలు	శెనగలు
గుంటూరు	260.00	250.00

వేరుశనగ

	పప్పు	నూనె
విజయవాడ	—	—
మచిలీపట్నం	800.00	805.00
గుంటూరు		550.00

మిర్చి

	1వ రకం,	2వ రకం
గుంటూరు	860.00	700.00

బెల్లం

	1వ రకం,	2వ రకం
అనకాపల్లి	—	—

ధనియాలు

గుంటూరు	500.00

కొబ్బరికాయలు

	[1000 కి] కొత్తవి,	పాతవి
పాలకొల్లు	700.00	900.00

బంగారం-వెండి

తులం	కిలో
బంగారం 673.00	వెండి 1250.00

కంట్రాక్టర్లపై అమ్మకపు పన్ను రద్దుకై విజ్ఞప్తి

రాష్ట్రకాంట్రాక్టర్ల సంఘ అధ్యక్షుడు శ్రీ బోస్ ప్రకటన

విజయవాడ, డిసెంబరు 28

అన్ని తరగతుల కాంట్రాక్టర్లపై ఇటీవల కొత్తగా అమ్మకపు పన్ను విధిస్తూ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను వెంటనే రద్దుచేయవలసిందిగా రాష్ట్ర కాంట్రాక్టర్ల సంఘం అధ్యక్షులు శ్రీ వై. జి. బోస్ నిన్నటికి పత్రికలవారికి తెలుపుతూ చేసిన ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

దీనివల్ల చిన్న, మధ్య తరగతి కాంట్రాక్టర్లు తీవ్ర ఇబ్బందులకు గురౌతారని ఆయన పేర్కొన్నారు.

గతంలో ఇలానే అమ్మకం పన్ను విధించినపుడు కాంట్రాక్టర్లు సుప్రీంకోర్టుకు వెళ్ళారని, దానిని రద్దుచేస్తూ సుప్రీంకోర్టు తీర్పునకూడా యిచ్చిందని, ఫలితంగా వసూలు చేసిన మొత్తాన్ని ప్రభుత్వం తిరిగియివ్వాల్సి వచ్చిందని ఆయన వెల్లడించారు.

ఈ సమస్యపై పోరాడేందుకు మొన్న యిక్కడ జరిగిన సంఘ సమావేశంలో కార్యాచరణ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు.

ఈ కమిటీ గౌరవాధ్యక్షులుగా శ్రీ గారపాటి రామయ్య, అధ్యక్షులుగా శ్రీ పాలడుగు సుబ్బారావు, కన్వీనర్లుగా శ్రీ పి. నాగేశ్వరరావు, పి.రామబాబు, డి. బి. రాజేంద్రప్రసాద్ జి. రామయ్య ఎం. పెద్దన్న మరో 15 మంది సభ్యులు వున్నారు.

ఈ సమావేశంలో సంఘ ప్రధాన కార్యదర్శులు శ్రీ యస్. భావనారాయణ, పోలవరపు నాగేశ్వరరావులు ప్రభుత్వ ఉత్తర్వులను, నిబంధనలను వివరిస్తూ, కాంట్రాక్టర్లు అమ్మకపు పన్ను కట్టవలసిన లేదని పేర్కొన్నారన్నారు.

కాంట్రాక్టర్స్ వాణి

రాష్ట్ర కాంట్రాక్టర్ల ప్రధాన కార్యాలయానికి, "కాంట్రాక్టర్స్ వాణి" పత్రికా కార్యాలయానికి శ్రీ యిక్కడ మైనేని రాజగోపాలరావు, నాగభూషణంలు మొన్న యిక్కడ ప్రారంభోత్సవం చేశారు. (వి. వి.)

తుపాను బాధితులకు దీర్ఘకాలిక సహాయ చర్యలకై కేంద్ర సహాయం

శాసన మండలిలో ప్రభుత్వ, ప్రతిపక్ష సభ్యుల విజ్ఞప్తి

హైదరాబాద్, డిసెంబరు 28

తుపాను, ఉప్పెన బాధితులకు తక్షణ, దీర్ఘకాలిక సహాయం చర్యలు సమర్థవంతంగా చేపట్టాలని, ఇందుకు కేంద్ర ప్రభుత్వం ఉదారంగా గ్రాంటు రూపంలో సహాయం చేయాలని, తుపాను ఉపద్రవంపై నిన్న మూడవ రోజు శాసనమండలి చర్చలో పాల్గొన్న జనతా, కాంగ్రెసు, టీచర్స్ ప్రతినిధులు కోరారు.

జనతా సభ్యులు శ్రీ వి. వి. రాఘవాచారి చర్చను ముగిస్తూ కేంద్రంపై వత్తిడి తెచ్చి హెచ్చు నిధులు పొందడానికి అన్ని పార్టీలు వాదసామైక్యంగా కృషి చేయాల్సివుందన్నారు. అయితే ముఖ్యమంత్రి అహంభావ వైఖరిని అవలంభించి యితర సహాయ చర్యలకుగాని, యితర ప్రతిపాదనలకు గాని విముఖంగా వున్నారని విమర్శించారు. కృష్ణా జిల్లాలో సహాయ కార్యక్రమాల దాయకను పంచాయితీస్థాయి తరవున శ్రీ పుండ్రి కృష్ణారావుకు అప్పగించడంకూడా పొరపాటని అయన అన్నారు. స్వంత పార్టీలో కూడా పేర్కొనకుండా ఏమాత్రం అవగాహన లేకుండా చేసినట్టుగా వున్నది. ప్రతి అప్లికేషన్, సవరణలలో తుషాన్ల దృష్ట్యా కృష్ణా డెల్టాలో వరి వంట తరుణంలో పొర్సు తేలాలి.

శ్రీ తె. కోటేశ్వరరావు (సి.డి.యస్.): ఇటీవల కాలంలో జిల్లాపరిషత్ పాఠశాలకు కంట్రాక్టర్లు కట్టిన భవనం ఒక్కటి కూడ తుఫాన్లకు నిలవలేదు. గట్టి భవనాలు కట్టించాలి. పాలా జిల్లాలో గ్రంథాలయాలు దెబ్బతిన్నాయి. విద్యాసంస్థలకు రు. 10 కోట్ల గ్రాంటు యివ్వాలి.

శ్రీ వలపతిరావు (జనత): నిజాంజిల్లా వరహా, కరదా నదుల ఫరదాబాధితులకు తగినసహాయం అందలేదు. అక్కడ మన్న బాలాకాలకు శిస్తు రెమిషన్ యివ్వాలి. జిల్లాను వరద బాధిత ప్రాంతంగా ప్రకటించాలి.

చక్రపాణి [కాం]: సముద్రతీర ప్రాంతాన్ని పరిపరిపోరం యివ్వాలన్నారు.

శ్రీ యస్. యస్. రాజు మాట్లాడుతూ హైదరాబాద్‌లో నవంబర్ 20 న కేంద్ర హోంమంత్రి శ్రీ జుల్‌సింగ్ తుఫాన్ ఉప్పెన గురించి మాట్లాడకపోవడానికి రాష్ట్ర ప్రభుత్వమే కారణమని, నష్టాల్ని గురించి అతుకుల చెప్పడంలో రాష్ట్రప్రభుత్వం విఫలమైందని అన్నారు. తుఫాన్లకు సంబంధించిన పాటనలపై సుప్రీంకోర్టు న్యాయమూర్తి చేత విచారణ జరిపించాలన్నారు.

శ్రీప్రగడ కోటయ్య (కాం): కృష్ణ రెమిషనూ పాటు చెయ్యాలి, రైతులకు పన్నులు కూడ రద్దు చేయాలి. బ్యాంకు అప్పులు రద్దుకు గురించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని బ్యాంకుల డైరెక్టరేలను సమావేశ పరచి చర్చించాలి. తుఫానువల్ల దెబ్బతిన్న ప్రాంతాల్ని జాతీయదృక్పథంగా పెనుకబడిన ప్రాంతాలుగా ప్రకటించి పరిశ్రమల ఫ్యూచర్ నిర్మాణానికి, రాయితీల సౌకర్యాన్ని వర్తింపచేయాలి లింక్ రోడ్లు నిమిత్తం కేంద్ర నిధులు బ్రయం కేవలం రు. 50 లక్షలని పేర్కొనడం ఏమాత్రం అవగాహన లేకుండా చేసినట్టుగా వున్నది. ప్రతి అప్లికేషన్, సవరణలలో తుఫాన్ల దృష్ట్యా కృష్ణా డెల్టాలో వరి వంట తరుణంలో పొర్సు తేలాలి.

శ్రీ తె. కోటేశ్వరరావు (సి.డి.యస్.): ఇటీవల కాలంలో జిల్లాపరిషత్ పాఠశాలకు కంట్రాక్టర్లు కట్టిన భవనం ఒక్కటి కూడ తుఫాన్లకు నిలవలేదు. గట్టి భవనాలు కట్టించాలి. పాలా జిల్లాలో గ్రంథాలయాలు దెబ్బతిన్నాయి. విద్యాసంస్థలకు రు. 10 కోట్ల గ్రాంటు యివ్వాలి.

శ్రీ వలపతిరావు (జనత): నిజామాబాద్ జిల్లా వరహా, కరదా నదుల ఫరదాబాధితులకు తగినసహాయం అందలేదు. అక్కడ మన్న బాలాకాలకు శిస్తు రెమిషన్ యివ్వాలి. జిల్లాను వరద బాధిత ప్రాంతంగా ప్రకటించాలి.

చక్రపాణి [కాం]: సముద్రతీర ప్రాంతాలలో వల్లకాలు, ఇతర జీవులకు పలు అంతస్థుల భవనాలు నిర్మించాలి. వెంటనే ఉపాధి కల్పన దృష్టితో పథకాలు అమలుపరచాలి. చౌడుపడ్డ భూములు విషయమై వ్యవసాయ నిపుణుల అధ్యయనం చేయించాలి.

శ్రీ మూడవరావు [పి.డి.యఫ్.]: పర్చూరు ప్రాంతాలు తీరుపని పుండే పాలా నష్టాలు తగ్గించడానికి చీలువేదీ. చదివుకుంటూ పట్టుకుగుడిలోతలదాచుకున్నవారు బ్రతికారు. సూపర్ సైక్లోన్ వచ్చినదో, హెచ్చుమందిప్రాణాలు పోయేవుండేవారు. సామాన్య ప్రజలు పేరు చెప్పగా మృత్యువుతో పోరాడారు.

శ్రీ రెంగారెడ్డి (కాం): చౌడువారిన, ఇసుక మేట పడ్డ భూముల్ని పూర్తిగా ప్రభుత్వ ఖర్చుతో బాగుచేయించి నాసరికి తేవాలి. కేంద్రం హెచ్చుస్థాయి సహాయంతో ముందుకు రావాలి. చిన్నపన్న లోపాలను భూతద్దాలతో చూపరాదనుకు.

శ్రీ మాజీర్యారావు (సి.డి.యస్.) యువకులు ఉపాధ్యాయులు అనేక రాజకీయ పార్టీల కార్యకర్తలు అహోరాత్రులు కృషిచేసి మానవత విలువలను నిలబెట్టారు. రాజకీయ వాదులు మాత్రం యీ దాదుగాల్ని స్వప్రయోజనాలకు వాడుకోజూశారు. ప్రకాశంజిల్లా కలెక్టరు సహాయ చర్యల్ని ఉపాధ్యాయులకు విద్యార్థులకు వప్పగించడంతో సత్వరం సమర్థవంతంగా ఎలాటి అవినీతి లేకుండా అమలుజరిగాయి. ఉప్పెనలో మరణించిన 10 మంది ఎయిడెడ్ ఉపాధ్యాయులకు నిబంధనలు సడలించి కుటుంబ పథకం అమలు అయ్యేలా చూడాలి.

చర్చలో యింకా కాంగ్రెసు సభ్యులు శ్రీమతి సావిత్రిదేవి, కొండా పార్వతీదేవి, శ్రీగాలేటివెంకటేశ్వర్లు, శ్రీకెమ్మెలపాప్పారావు, శ్రీ శివరామరాజు, పి.డి.యఫ్ సభ్యులు శ్రీ మాడ్డు బాలకృష్ణమ్మ, ఇండిపెండెంట్ శ్రీరామబ్రహ్మంలు కూడాపాల్గొన్నారు.

10 ప్లస్2 విధానాన్ని కొంతకాలం అమలు జరిపి ఫలితాలు చూడాలి

కేంద్రానికి శ్రీ అమియదాస్ గుప్తా విజ్ఞప్తి

కలకత్తా, డిసెంబరు 28

ప్రస్తుత 10+2 విద్యావిధానాన్ని కొంతకాలం అమలుజరిపి చూడాలని అఖిలభారత యూనివర్సిటీ, కాలేజీ టీచర్ల సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ అమియదాస్ గుప్తా కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

10+2 విధానంస్థానే 8+4పద్ధతిని ప్రవేశపెట్టాలని యిటీవల యిక్కడ జరిగిన అఖిలభారత విద్యా మహాసభ సిఫార్సు చేయడం వల్ల ఆయన ఆశ్చర్యాన్ని వ్యక్తంచేశారు.

ఈ సిఫార్సులు ప్రభుత్వ అభిప్రాయాలను ప్రతిబింబిస్తున్నట్లయితే మనం ప్రస్తుతమున్న విధానాన్ని సమగ్రంగా అమలు జరిపి చూడకుండా మరో కొత్త విధానాన్ని ప్రవేశపెట్టడమనేది అని శ్రీ అమియదాస్ గుప్తా ఇటీవల ఇక్కడ ఒక ప్రకటనలో చెప్పారు.

కొఠారి కమిషన్ సిఫార్సు చేసిన, ప్రాథమికంగా అమోదం పొందిన ప్రస్తుత 10+2 విధానం "అత్యవసర పరిస్థితి బట్టికాదు" అని శ్రీ దాస్‌గుప్తా అన్నారు. ప్రస్తుతం ఈ విధానాన్ని ఎక్కువ రాష్ట్రాలు ప్రవేశపెట్టాయని అయన అన్నారు. ఈ విధానాన్ని ఏ రాష్ట్రంకూడా తిరస్కరించలేదని అన్నారు.

ప్రస్తుతం పలే పెత్తందారీ దోరణులో గాక, ఉపాధ్యాయ సంఘాలు, విద్యారంగంలో యితరుల సహకారాన్ని సాధించే విధంగా ప్రజాతంత్ర పద్ధతిలో ప్రస్తుత విధానాన్ని అమలు జరపాలని ఆయనకోరారు.

'వనరుల వృధా' సాధనతో ఉన్నతవిద్యను కేటాయింపులను తగ్గించాలన్న కేంద్ర విద్యామంత్రి డాక్టర్ పి. సి. చుందర్ ప్రతిపాదనను కూడా శ్రీదాస్‌గుప్తా వ్యతిరేకించారు.

చార్లీచాప్లిన్ మృతికి సంతాపం

శ్రీ గూడపల్లి నాగేశ్వరరావుచే

విజయవాడ, డిసెంబరు 27

చార్లీచాప్లిన్‌కు శ్రద్ధాంజలి ఘటిస్తూ ప్రపంచ శాంతి సంఘీభావ సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ గూడవల్లి నాగేశ్వరరావు ఈ క్రింది సంతాప ప్రకటన చేశారు.

"శాంతి అంటే నా దృష్టిలో అదే రాజకీయమయితే నేను రాజకీయవాదినే. ఈ శాంతి కాముకులలో ఒకనిగా వుండడమే నాలోని ఏకైక రాజకీయాంశం...గెలిచినా, ఓడినా, ఇతమిద్ధంగా వున్నా లేదా ఏమీ పుండబోదు.....ఒకవేళ ఎవరైనా శాంతికి వ్యతిరేకంగా పిలుపిస్తే వారితో అసంగీకారానికి అవకాశం తెలుపుతాం."

ప్రపంచ శాంతి ఉద్యమంతో సంబంధం గల చార్లీచాప్లిన్ చెప్పిన మాటలివి. ఆయనకు ప్రపంచ శాంతి సంఘం అంతర్జాతీయ శాంతి బహుమతులు ప్రదానం చేసింది.

శాంతి ప్రయోజనానికి దోహదంచేసే మానవ సృజనాత్మక కృషికి అమెరికా నుండి బహిష్కరింపబడ్డాడు. గొప్ప కళాఖండాలైన "ది హోబరన్ ఫ్యామ్, ది గ్రేట్ డిక్టేటర్, మోడర్న్ టైమ్స్, సిటీ లైట్స్" తదితర చిత్రాలను అయన సృష్టించాడు.

మహత్తర సృజనాత్మక కళాకారుడు చార్లీచాప్లిన్ ఇకలేడు ఆ మహనీయ శాంతి కాముకునికి మనం జోహార్లు అర్పిద్దాం.

పంచాయతీ ఆఫీసు నూతన భవనాలకు ప్రారంభోత్సవం

మంత్రి శ్రీ నారపరెడ్డిచే

(విశాలాంధ్ర విలేకరి)

ఒంగోలు, డిసెంబరు 26

ఆంధ్రప్రదేశ్ పంచాయితీ రాజ్ శాఖా మాత్యులు శ్రీ రొండా నారపరెడ్డి మద్దిపాడు పంచాయితీ సమితిలోని గుమ్మళంపాడు-ఒంగోలు పంచాయితీ సమితిలోని చిలకపాడు గ్రామాలలో వరుసగా 17 వేలు-45 వేల ఖర్చుతో నిర్మించబడిన నూతన పంచాయితీ ఆఫీసు భవనాలకు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంలో గుమ్మళంపాడు గ్రామంలో జరిగిన వత్తరు స్థానిక శాసన సభ్యులు శ్రీ అరేటి కోటయ్య అధ్యక్షత వహించారు.

మంత్రి శ్రీ నారపరెడ్డి ప్రసంగిస్తూ సంత నూతల పాడునుండి రాచవంబ్రపురం వరకు గల రోడ్డుకు రు. 2 లక్షల 70 వేలతో బాగు చేయించడం జరుగుతుందని అన్నారు. స్థానిక చెరువు మరమ్మత్తుకు రు. 40 వేలు మంజూరు చేయబడినట్లు తెలిపారు.

సభలో మద్దిపాడు సమితి మాజీ అధ్యక్షులు శ్రీ మోపర్తి పున్నయ్య చౌదరి ప్రసంగించారు శాసనసభ్యులు శ్రీదాజగోపాల రెడ్డి, జిల్లా పరిషత్ మాజీ అధ్యక్షులు శ్రీ పోతుల చెంచయ్యలు ప్రసంగించారు.

మద్దిపాడు పి. డి. ఒ. శ్రీ యం. రామచంద్రరావు తుపాను బాధితుల నిధికి గాను రు. 555 లను చెక్కును మంత్రికి అందచేశారు. తొలుత గ్రామ సర్పంచ్ శ్రీ వెంకటసుబ్బయ్య స్వాగతం చెప్పారు.

చిలకంపాడులో జరిగిన మహాసభకు శ్రీ పోతుల చెంచయ్య అధ్యక్షత వహించారు.

గ్రామ సర్పంచ్ శ్రీ వాలినేని కృష్ణయ్య స్వాగతం పలికారు.

శాసన సభలో శ్రీ కాటూరి నారాయణస్వామి, శ్రీఆరేటికోటయ్య, శ్రీ రాజగోపాల రెడ్డి, పామర్రు బ్యాంక్ అధ్యక్షులు శ్రీదేవర పల్లి పోలిరెడ్డి, జిల్లాకాంగ్రెసు అధ్యక్షులు శ్రీ జి. పట్టాభి రామస్వామి చౌదరి, మోపర్తి పున్నయ్య, తదితరులు మాట్లాడారు.

మంత్రి ఆ గ్రామానికి చెందిన 8మందికి దుక్కిటి ఎద్దులు, గొర్రెల కొనుగోలుకు గాను 33 వేల రూపాయల రుణం మంజూరు పత్రాన్ని అందజేశారు. ఈ స్కీము యస్. యస్. డి. పి. వారు రూపొందించగా సెంట్రల్ బ్యాంకు అఫ్ ఇండియావారు దబ్బు సమకూర్చుతున్నారు.

మత్స్యకారులకు పడవ

శ్రీలర్. వి. వైద్యనాథయ్యర్ ఒంగోలు జాలారా మహమూదు గ్రామంలో వెన్నవారి సహాయం కోసమై యిచ్చాడిన కాకినాడ మాదిరి చేపలు పట్టుపడవ ఒకదానిని ఈ నెల 17వ తేదీనసముద్రంలోనికి ప్రవేశింపచేశారు.

ఈసందర్భంలో ఈగ్రామంలోఒకలక్షరూపాయల ఖర్చుతో నిర్మించబడిన 5 కాకినాడ నావలు, ఒకలక్ష 22½ వేలూరుపాయలతోపాటు నైలాన్ వలలు 49 మందికి పంచిపెట్టారు.

ఈ పథకం వలన 79 మందికి ఉపాధి లభిస్తుంది, యిందులోనున్నకారుకార్మికులు అభివృద్ధిసంస్థ వారు 75 వేల మేరకు సబ్సిడీ మంజూరు చేస్తున్నట్లుగా ప్రాజెక్టు ఆఫీసరు శ్రీ డి. సీతారామమూర్తి చెప్పారు. బ్రాంచి మేనేజరు శ్రీ యస్. గణేశన్ ప్రసంగిస్తూ యీ గ్రామంలో 6 లక్షల రూపాయల మేరకు సెంట్రల్ బ్యాంకు అఫ్ ఇండియావారు మంజూరు చేసినట్లు తెలియ జేశారు.

తొలుత గ్రామసర్పంచ్ శ్రీయల్. శంభు ప్రసాద్‌రెడ్డి స్వాగతం పలికారు.

ఒంగోలు పంచాయతీ సమితి వి. డి. ఒ. శ్రీ వి. కోటేశ్వరరావు తదితరులు హాజరైనారు.

విద్యాబోధన అర్హతలపైననే టైప్‌రైటింగ్‌విద్యాసంస్థలకు గుర్తింపు

మహాశయా!

టైపురైటింగు పద్ధతిలో విద్యలు నేర్చే సంస్థలు సాంకేతిక విద్యాశాఖ పరిపాలనలో వున్నప్పటికి, మొన్న మొన్నటి వరకు స్కూళ్ళ ఇన్‌స్పెక్టర్లే తనిఖీ చేయడికి గుర్తింపు (రికగ్నిషన్) ఇస్తూవుండేవి. కాని పట్నోరంపత్రరంనుంచి సాంకేతిక విద్యాశాఖ ఇన్‌స్పెక్టరే యీ తనిఖీ జరిపి రికగ్నిషన్ యివ్వగలరని ప్రకటించాడు. లోగడ విద్యాశాఖాధికారులు ఉపాధ్యాయుల యోగ్యతలు అర్హత మొదలైన విషయములను మాత్రమే పరిగణనలోకి తీసుకొని విద్యాలయముల సస్థింపును సిఫార్సు చేసేవారు. కాని యిక ముందు వచ్చే సాంకేతిక విద్యాశాఖాధికారులు విద్యార్థులకు యిచ్చు రబీదు పుస్తకములు, చిహ్నం, ఆఫర్లు, నిబ్బంది జీతములు పుస్తకములు, వారు పనిచేయు గంటలు మొదలైన వివరములతోకూడినపుస్తకములు పుంచి తనిఖీ చేయించుకొనవలెనని చెప్పుచున్నారు. వీటిని తనిఖీ చేసేందుకు అదాయపు పన్ను శాఖవారు, లేబరుడిపార్టుమెంటు వారు పుండగా సాంకేతిక విద్యాశాఖవారు దీనికి పూనుకొనుట చాలా ఆశ్చర్యంగా వున్నది.

ప్రభుత్వమువారు యీ సంస్థలకు ఏ విధమైన ఆర్థిక సహాయం చేయుటలేదు. ఇట్టి వ్యక్తిగతమైన లెక్కలు పుస్తకములు వగైరా తనిఖీ చేసేఅధికారములను సాంకేతిక విద్యాశాఖ యిన్‌స్పెక్టరులకు కల్గించుట అనేక అవాంఛనీయ పరిస్థితులకు దారి తీసి విద్యా సంస్థలకు తీరని బాధను నష్టమును కలిగించి తద్వారా విద్యార్థుల చోదనకు విఘాతం కలిగించును.

అందువలన సాంకేతిక విద్యాడైరెక్టరు యీ విషయమును పునర్విమర్శ చేసి విద్యాబోధన యోగ్యతల పరీక్షల మేరకే ఇన్‌స్పెక్టరు అధికారములను పరిమితం చేయవలసిందిగా కోరుచున్నాను.

ఇట్లు,
జి. వి. రాఘవాచార్యులు
జేనవాద స్కూల్ అఫ్ కామర్స్
విజయవాడ-2

నిరాధారులైపోయిన రేపల్లె తాలూకా రజకుల బాధలు!

మహాశయా!

తుఫానుకు రేపల్లె తాలూకాలోని 1467 రజకుల యిళ్ళు గోడలతో సహా కూలిపోయాయి.

తుఫానుకు ముందు వృత్తిపై నిలదీసుకున్న చాకు, సున్నం, బొగ్గులు, స్టీలింగ్ పాదరు, బట్టలుడికేదా, సీలిమందు, నిప్పు వగైరా సర్వం నీటిలో కరిగిపోయి యింటికి రు. 200 మేరకు నష్టము వాటిల్లింది.

ఇళ్ళుపోయి, వృత్తి చేసుకొని ఆధారం పోయి, యింటి సామాగ్రి వృత్తి సరుకులు పోయి కట్టుబట్టలతో మిగిలిపోయి యింటికి దాదాపు రు. 3, 4 వేల నష్టాలలో కృంగిపోయి భార్య, బిడ్డలతో బాటియాకుల పందిళ్ళలో తల దాచుకొని నానా బాధలు పడుతున్నారు.

సంవత్సరం పొడుగునా తమతో చాకిరీ చేయించుకొని రైతులు వంటలు పోయి గోడు పడుతుండగా ముందు ఆకూడా అణగారి పోతున్నది.

ఈ విషయాల పరిస్థితిలో ఈ కుటుంబాలకు నష్టపోయిన పనుకుల నిమిత్తం ఇంటికి రు 200 ఉచితంగాను, యిళ్ళు కట్టుకొనుటకు, వృత్తిసామాగ్రి సమకూర్చుకొనుటకు సగం సబ్సిడీపై యింటికి రు 1500 ధనసహాయం చేసి ఆదుకోవలసిందిగా కోరుచున్నాం.

ఇట్లు,
దూపిపూడి సాంబయ్య,
అంగలకుదురు సత్యనారాయణ,
వెల్లంకొండ కోటేశ్వరరావు,
ఓలేటి రాఘవులు,
రేపల్లె తాలూకా రజకుల సేవాసంఘ అధ్యక్ష, ఉపాధ్యక్ష, కోశాధికారి కార్యవర్గ సభ్యులు

భైరవునిపల్లి గ్రామానికి విద్యుచ్ఛక్తి - అప్రోచ్ రోడ్డు రిపేరు అవశ్యకత

ఆర్యా!

ఖమ్మం తాలూకా, పాలేరు ప్రాంతంలో నాగార్జునసాగర్ కమేండ్ డవలప్‌మెంటు ఏర్పాటుపోవున్న భైరవునిపల్లి గ్రామానికి విద్యుచ్ఛక్తి మంజూర్ అయి చాలాకాలమయింది. యీ గ్రామం సమీపం నుంచే నాచేపల్లి గ్రామానికి పోయిన కరెంటు స్తంభాల లైను కూడా వున్నది. కాని మా గ్రామప్రజలు దురదృష్టమేమో కాని యింతవరకు కరెంటు స్తంభాలు వేయలేదు, దీనికి గ్రామపంచాయితీ వారి నిర్లక్ష్యమో లేక అధికార్ల అలక్ష్యమో తెలియదు. కాని గ్రామప్రజలుమాత్రంవిద్యుత్ సౌకర్యం కోసం ఎదురుచూస్తున్నారు. కాబట్టి డిపార్టుమెంటు అధికార్లు తక్షణమే కలుగజేసుకొని త్వరలో మా గ్రామంలో విద్యుద్దీపాలు వెలిగించే ఏర్పాటు చేయవలసిందిగా కోరుచున్నాను.

అలాగే మా గ్రామం నుంచి చెర్వుమాధవరం రోడ్డు వరకు లోగానే మట్టితో అప్రోచ్ రోడ్డు పోయించారు. యీ సంవత్సరం మాగ్రామానికి పుష్కలంగా నాగార్జునసాగర్ జలాలను వదిలారు. అనేక మంది రైతులు తమకున్న మెట్టపొలాలను సూతనంగా పూగాణి సేద్యం చేస్తున్నారు. దీని కోసం కమేండ్ ఏర్యా డెవలప్‌మెంటు కమిటీవారు కూడా రైతులను అనేక విధాల ప్రోత్సహిస్తున్నారు.

పంట కాలువ నుంచి పడిలిన నీరు కొన్ని చోట్ల అప్రోచ్ రోడ్డు దాటి ఇవతల ప్రక్కనున్న పొలాలకు వస్తున్నందువల్ల అనేక ప్రదేశాలలో రోడ్డుకు గండ్లు పట్టం మూలాన రోడ్డు పైనుంచి బండ్లుగాని, వాహనాలుగాని తిరగడానికి వీలులేకుండా పోయింది.

కమేండ్ ఏర్యాలో రోడ్ల నిర్మాణంకోసం ప్రభుత్వం ఎంతో డబ్బు కేటాయించింది. కాబట్టి వెంటనే యీ రోడ్డుపైన మెటల్ వేయిస్తూ రోడ్డుకు ఇవతల వైపు పొలాలకు నీరు అందించుటకోసం అవసరమైన ప్రదేశాలలో రోడ్డుకు సిమెంటుపైపులు అమర్చడం, అవసరమైన చోట కల్వర్టులు కట్టించడం ద్వారా ప్రజలకు రహదారిసౌకర్యం కలిగించవలసిందిగా కోరుతున్నాను.

ఇట్లు,
గుండవనేని వెంకటాద్రి
భైరవునిపల్లె గ్రామం

గమ్ములేని పోస్టల్ స్టాంపుల విక్రయం నిలిపి వేయాలి

మహాశయా!

విజయనగరం పోస్టు ఆఫీసులో సూర్తిగా గమ్ములేని 20 పైసల పోస్టల్ స్టాంపులు అంటి అంటని స్థితిలోవున్న ఇతర స్టాంపులు అమ్ముతున్నారు.

దీనివలన సామాన్య ప్రజానీకం స్టాంపు అంటించాలంటే గమ్ముకోసం వెతకాలి. ఇది ప్రజలకు అనవసరమైన అవస్థ. క్రమ అనీ, యిందువల్ల ఆలస్యం జరుగుతున్నదనీ, కాబట్టి గమ్ములేని స్టాంపులు అమ్మకాలు నిలిపివేయాలని ఇకమీదట గమ్ముతో పూర్తిగా నింపిన స్టాంపులను మాత్రమే పోస్టల్ డిపార్టుమెంటు విడుదల చేయాలని పోస్టల్ సూపరింటెండెంటు వారిని కోరుచున్నాను.

ఇట్లు,
మొకర అప్పారావు,
విజయనగరం.

ఇది ఔదార్యం అనిపించుకుంటుందా!

మహాశయా!

తుఫాను తరవాత రాష్ట్ర ప్రభుత్వం, స్థూల పిల్లర్సిటీబోర్డు తుఫాను బాధిత ప్రాంతాల్లో సవరంకు, డిసెంబరు నిల్లులన్నీ జనవరి 31 లోగా కట్టవచ్చునని ఉదారంగా పత్రికా ప్రకటన లిచ్చారు.

జనవరిలో ఎలాగూ కట్టారి కనుక దాని పట్ల రైతులు తెలాంటి ఆసక్తిగా ఉండబోరనేదీ.

కనీసం ఆ ప్రకటనసరుకూడా అమలు జరపటంలేదు. ఒక్క రేపల్లె సబ్‌డివిజన్ పరిధిలోనే యీ నెలలోనే రు. 2 లక్షలు పనులు చేయాలని పై అధికార్లు బిర్రకెక్కలకు చెప్పుతున్నారు. బాగా ఎక్కువగా విద్యుత్ వాడే వేసవికాలంలోనే యీ పరిధిలో సుమారు రు. 3 లక్షలు అదాయం పుంటుంది. యిప్పుడు రు. 2 లక్షలు అంటే పూర్తి వసూలే సన్నమాట.

అమలు జరగని యిలాంటి ప్రకటనలతో కొందరిని మభ్యపెట్టి పచ్చేమో గాని, బాధిత ప్రాంతాల ప్రజలను మభ్యపెట్టి ప్రయోజనం పుండదు గదా! కనుక యిటువంటి ప్రకటనల్లో కన్నా- ఆచరణలో ఔదార్యం చూపటం మంచిదని, మానవత్వమని రాష్ట్రప్రభుత్వానికి, విద్యుత్ బోర్డు వారికి మనవి చేస్తున్నాను.

ఇట్లు,
మంచన వెంకటసుబ్బయ్య
తుపాను బాధితుడు
పేరుదాలంక

తుపాను బాధితులకు మ్యూజికల్ నైట్ ద్వారా విరాళాల సేకరణ

ఇల్లెందు, డిసెంబరు 28

స్థానిక జగదాంబ టాకీసు మ్యూజికల్ నైట్, మిమిక్రీ ప్రదర్శనకు ఉచితంగా యివ్వబడింది. శ్రీయుతులు ఆర్.నర్సయ్య, బి. హరిగోపాలు ఈ కార్యక్రమాలను నిర్వహించి తుపాను బాధితులకు ఒక వేయి రూపాయలు సేకరించారు.

గుంటూరులో

గుంటూరులోని ఎస్. కె. వి. ఎం. ఎం. హైస్కూలు టీచర్లు, విద్యార్థులు రు. 607 ముఖ్యమంత్రి తుపాను సహాయ నిధికి అందజేశారు.

తిరుపతిలో

వెంకటా టలవతి మిల్స్ వర్కర్స్ యూనియన్ తరపున తుపాను బాధితుల సహాయార్థం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సహాయ నిధికి రు.3360, తమిళనాడు ముఖ్యమంత్రి సహాయ నిధికి రు. 1,116 సమర్పించడం జరిగింది.

కరీంనగరిలో

కరీంనగర్ హెడ్‌క్వార్టర్ అసమత్రిలోని మెడికల్ ఎంప్లాయీస్ ముఖ్యమంత్రిసహాయ నిధికి 1080 రూపాయలు సంపాదించి మూడు బస్తాల బట్టలు కూడా సేకరించి తుపాను బాధిత ప్రాంతాలకు పంపారు.



విజయవాడ - అలంకార్‌లో

విజయవంతంగా ప్రదర్శింపబడుతున్నది.





విచిత్రం కాదు
జరుగుతున్న నిజం
యక్షప్రశ్నలతో
సతమతం కాపిడ్డు
మా విజయ గ్రూపులో వెంటనే
మెంబరుగా చేరండి.
మొదటి డ్రా 1-1-78

మీ సొమ్మును గరిష్ట లోనితో సహా పువ్వుల్లోపెట్టి తిరిగి ఇస్తాము. అంతే కాదువిలువై నబహుమతులుకూడాపొందండి

నైజా బ్యాంకు వారి ఫిక్సెడ్ డిపాజిట్టు రకీదుయిచ్చే ఏకైకసంస్థ

విజయవాడ సేవింగ్స్ ప్రైవేట్ లిమిటెడ్,
ప్రకాశంరోడ్డు- విజ